పంచాంగం

మంగళవారం

12-2-1963

శ్రీ శుభకృత్తు సంవత్సర మాఘ బహుళ పంచమి రాత్రి 2-41 వరకు. ఉత్తర ఉదయం 10-27 వరకు. వ్యర్జం రాత్రి 7-49 మొదలు 9-31 వరకు.

వాపారస్థులకు:- వెండిబంగారాలు తేకి ప్రత్తినూలు తేకి మానెడినూలు తేకి ధాన్యాలు అపరాలు నిలకడ.

రైతులకు:- కోతలకు ధాన్యాలు. పశువులు కొనుటకు. మంచిది దున్నుటకు ప్రతికూలము

మంచిచెడ్డలు: దైనందినవృత్తివ్యాపారాలకు. విద్యా విజ్ఞానాలకు వినోదాలు పశువులు కొనుటకు అనుకూలము డబ్బు ఇచ్చి పుచ్చుకోడాలకు స్వేచ్ఛలేవనీ కొత్త మనుష్యులతో వ్యవహరించుటకు అధికారులను చూచుటకు మంచిది కాదు

అదృష్టసంఖ్యలు. 7-9-3

ఆంధ్రభూమి

మంగళవారం ఫిబ్రవరి 12.63

"అవ్వ పేరే ముసలమ్మ"

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ

భవితవ్యంగురించి న్యూఢిల్లీ నుండి వెలువడిన అధికారిక మైన వివరణ పైసామెతను రుజువు చేస్తున్నది. ఫ్యాక్టరీ నిర్మాణానికి స్వస్తి చెప్పే ఆలోచన లేదని అభయ మిస్తున్నారు. కాని- (ఆ "కాని" అనేది ప్రమాదకర మైన హంసపాదు) కొన్ని సాంకేతికమైన అంశాలను పరిశీలించడం మాత్రం జరుగుతున్నదట.

అనగా—

ప్రస్తుతానికి నిర్మాణం ఆగిపోయినటు అంగీకరించారు. పథకాన్ని తిరగ వ్రాయించడానికి ప్రయత్నిస్తున్నట్లూ ఒప్పుకొన్నారు.

పునః పరిశీలన ఎంతకాలం పడుతుందో చూచాయగా నైనా - లీలా మాత్రంగా నైనా-చెప్పారు.

దీర్ఘకాలం పట్టవచునని వారికే అనిపిస్తున్నది. "దీర్ఘకాలం" అంటే ఎంత? శ్రీరాముని వనవాసం పధ్నాలుగేళ్లు; పాండవుల అరణ్యవాసం పన్నెండేళ్లు. రామచంద్రపురం ఫ్యాక్టరీ ఎన్నేళ్లు స్తంభీభూతంగా ఉంటుంది? సామగ్రి తుప్పు పట్టిపోదా? సిబ్బందీ నిరుద్యోగులై పోరా?

పోని - సావధానంగా పరిశీలించడానికి కతిపయసంవత్సరాలు పడతాయనుకుందాము.

పరిశీలన తేలిన తరవాత, కొత్త పథకం ప్రకారం కొత్త ఫ్యాక్టరీని రామచంద్రపురంలోనే కడతామని హామీ ఉందా ప్రకటనలో?

లేదు మౌనం; సరిగ్గా ఆ "పాయింటు" మీద పరమ మౌనం!

నిర్మాణాన్ని నిలుపు చెయ్యలేదు. కాని ప్రస్తుతానికి నిర్మించరు. ఎప్పుడు నిర్మిస్తారో అథవా నిర్మిస్తే యిక్కడే నిర్మిస్తారో లేదో- తెలియదు.

ఐనా నిలుపుచెయ్యటం లేదని మనం నమ్మాలి!

["తెగబలిసిన దేవదత్తుడు పగలు భోజనము చేయడు!"]

"అవ్వ పేరే ముసలమ్మ" అన్నట్టు. ఫ్యాక్టరీని ఎత్తివేశామనే సంగతినే అలంకారాలు వాడుతూ తిప్పి చెప్పారు. ప్రకటనలోని అసందర్భాలు యింకా చూడండి ఉత్పాదక శక్తి 55 మెగావాట్లు ఉండడం కంటె 100 మెగావాట్లు ఉంటే శోభతరంగా ఉంటుందని తెలుసున్నవారైనారట! ఎంత చోద్యం! ఆమాత్రం ఆలోచన మొదట్లోనే ఎందుకు రాలేదు? అయ్యో పాపం రామచంద్రపురం ఫ్యాక్టరీ [illegible] ఆశ్రయించి అంటే

తమకు వలమాలిన ప్రేమ. కాబట్టి యింకా పెద్ద ఫ్యాక్టరీ యిద్దామనుకుని అంచేత ప్రస్తుతానికి ఉన్నది ఊడపీకేస్తున్నారాపోని అదీ నమ్ముదామనుకుంటే—

1) నూరు మెగావాట్ల ఉత్పాదక శక్తిగల యూనిటు ఇతరకూ భారతదేశంలో ఎక్కడా లేవు. అమాంతం పాలసీ మార్చేయగలదా?

2) నూరు మెగావాట్ల యూనిటు కావాలంటూ వాటిని నేల బొగ్గు గనుల ప్రాంతంలోనే నెలకొల్పుతామని అంటున్నారు గదా రామచంద్రపురంలో నేల బొగ్గుగనులు లేవు కాబట్టి ఫ్యాక్టరీ అనివార్యంగా ఎత్తివేయవలసి వచ్చినందుకు చింతిస్తున్నామని మున్ముందు ప్రకటిస్తారా?

దూడ గడికోసమని తాటి చెట్టు ఎక్కినవాడు ఇంతకంటె మంచి సాకు చెప్పాడు.

ఇంతకూ న్యూఢిల్లీలో అధికార ప్రకటన వెలువరించిన ఆ అశరీరవాణి ఎవరిది? శ్రీ సుబ్రహ్మణ్యంగారి మంత్రాంగశాఖదా? ఫలానా అధికారి. ఫలానా శాఖ అని చెప్పరేమి? దస్కతులేని ఉత్తరాలను సర్కారువారు ఖాతరు చేయ్యరుగదా?

రాష్ట్రప్రభుత్వానికి ఏమైనా వివరణ వచ్చి ఉంటే ప్రజలకు తెలియచేయడం యుక్తం. ప్రతీదీ అతిగోప్యంగా ఉంచడంవల్ల చివరకు నష్టపోయేది రాష్ట్రప్రజలు గాని మంత్రివర్యులు కారు. మంత్రివర్గాలు గద్దె ఎక్కుతూంటాయి, దిగుతూంటాయి. అభివృద్ధి కార్యక్రమాలు వెనక్కుపోతే రాష్ట్రశ్రేయస్సు దెబ్బతింటుంది. కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఎలాగూ ఇక్కడికి విచ్చేస్తున్నారు. కనుక, రాష్ట్రప్రజలు ఎంతగా ఆందోళన పడుతున్నారో స్పష్టంగా ఆయనకు తెలియచెప్పడం అవసరం. ప్రజాసంస్థలూ వివిధ రాజకీయ పార్టీలూ ఆ పనికి పూనుకోవాలి.

ఇరాక్‌లో తిరుగుబాటు

మధ్య ప్రాచ్య దేశాలలో

ప్రభుత్వాలను కూలదోయడానికి "సాయుధ తిరుగుబాట్లు" జరగడం నిత్యనైమిత్తికకృత్యం. అందరినీ చంపి ఒక ఘనుడు అధికారంలోకి వస్తాడు. గద్దెమీద సరిగా కూర్చోవడానికి వాడు ప్రయత్నిస్తుండగానే వాడిని చంపి మరొకడు ప్రభుత్వం ఏర్పరుస్తాడు. అదొక రకమైన రాజకీయ రాసక్రీడ: పోని రుధిరక్రీడ. ఆ దేశాలవాళ్లకది అలవాటు. అంతేకాదు, సరదా.

మొన్న ఇరాక్ ప్రధాని కాసిమ్‌ను హత్యచేసి కొత్తముఠా అధికారంలోకివచ్చింది. మిలిటరీ ఆఫీసరైన కాసిమ్ లోగడ 1958 లో ఆ పద్ధతి మీదనే అప్పటి రాజైన పైజల్‌ను హత్యచేసి అధికారంలోకి వచ్చాడు. ఇప్పుడు కాసిమ్‌ను హత్యచేసింది కూడా మిలిటరీ ఆఫీసర్లే.

పూర్వం మెసొపొటేమియా అనబడే దేశం పేరు మారి మొదటి ప్రపంచయుద్ధం తరువాత "ఇరాక్" అయింది. టైగ్రిస్ యూఫ్రటిస్ నదుల మధ్య ఉన్న ఇరాక్ విస్తీర్ణం 172 వేల చదరపుమైళ్లు; జనాభా సుమారు 66 లక్షలు. అపారమైన చమురు గనులు ఉండడం మూలాన మధ్యప్రాచ్య "చమురు రాజకీయాలలో" యిరుక్కుంది. అమెరికా బ్రిటన్ పెట్రోలియమ్ కంపెనీలు అక్కడ చమురు గనులు గుత్తకు తీసుకుని కోట్లకొద్దీ ధనం ఆర్జిస్తాయి. అంచేత ఇరాక్‌ను రాజకీయంగా తమ కూటంలో ఉంచాలని బ్రిటన్ అమెరికన్ ప్రభుత్వాలూ, అటు తమవైపు లాగాలని సోవియట్ ప్రభుత్వమూ ఇరాక్ పాలక వర్గాలను గుంజుతూంటాయి. అది చాలదన్నట్లు యీ మధ్య మధ్యపాచ్యంలో నాసర్ క్రీనీడ దీర్ఘంగా సంచరిస్తూ, ఇరాక్‌కు కూడా ప్రాకింది. ఇందరు పెత్తందార్లు వెనుక నుండి యీలలు వేస్తూంటే హత్యలకూ తిరుగుబాట్లకూ ఏమి లోటు?

కాసిమ్‌కు హత్యలు చేసి అధికారంలోకి రావడమే తెలిసింది గాని అటు తరవాత పదవి సుస్థిరం చేసుకోవడం ఎలాగో తెలియలేదు అత్యాశలకు పోయాడు. ఇరుగుపొరుగు దేశాల వారితో ముఖ్యంగా ఈజిప్టు నియంత నాసర్‌తో పోట్లాటలు తెచ్చుకున్నాడు. కువైట్ మీద కన్ను వేసి బ్రిటన్ అమెరికాల ఆగ్రహానికి గురియైనాడు. స్థానిక కమ్యూనిస్టుల చేతులలో కీలుబొమ్మ అయాడు. దురహంకారం మినహా అతని లక్ష్యంఏమిటో గమనం ఎటో, ఎవరికీ బోధపడలేదు. ఎడాపెడా అందర్నీ కాల్చి చంపించాడు. చివరకు అతనినే మిలిటరీముఠా కాల్చివేసింది. "ప్రాణమ్ము ప్రాణమ్ము బదులుకోరు!"-అంతేగద!

కొత్తముఠా జాతకంఎలా ఉంటుందో చెప్పలేము; కాని వాళ్ళకు ప్రెసిడెంట్ నాసర్ మద్దతు పూర్తిగా ఉంటుంది; నాసర్‌కు వాళ్ళ మద్దతు ఉంటుంది. అంచేత అరబ్స్ లీగ్‌లో నాసర్ ప్రాబల్యం పెరగవచ్చు. ప్రస్తుత ఫలితం అదొక్కటే.

దేశ పరిస్థితుల పట్ల ప్రజలకుఆసక్తికల్గించాలి

లాయర్లకు శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

కర్నూలు. ఫిబ్రవరి 11

"దేశానికి సంబంధించిన వ్యవహారాల పట్ల ప్రజలకు ఆసక్తిని కల్గించే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి, న్యాయవాదులకు విజ్ఞప్తి చేసారు

ముఖ్యమంత్రి నిన్న మధ్యాహ్నం కర్నూలుకు వచ్చిన సందర్భంలో, అక్కడి న్యాయవాద సంఘం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి రక్షణనిధి విరాళం కింద జిల్లాలోని సభ్యులు, న్యాయశాఖ సిబ్బందివద్దనుండి సేకరించిన రు. 7772-లను ముఖ్యమంత్రికి సమర్పించారు.

ఈ సందర్భంలో శ్రీ వెంకటరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వంలోని వివిధ శాఖలలోని ఉద్యోగాల విషయంలో న్యాయవాదులకు కూడా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసారు.

అనంతరం ఆయన వైద్యుల పథకంలో ప్రసంగించారు. రక్షణనిధి విరాళం క్రింద వైద్యుల తరపున రు. 28 500లను సమర్పించారు.

స్థానిక నివాసులు, దాతలు శ్రీమతి చిన్న వెంకమ్మ, ఆస్పత్రిలోని శిశువుల వార్డుకు 50 వేల రూపాయలను విరాళంగా యివ్వగలమని వాగ్దానం చేస్తూ, 20 వేల రూపాయల బ్యాంకు చెక్కును ముఖ్యమంత్రికి సమర్పించారు.

రాజస్థాన్ కవులకు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘంవారి సన్మానం

హైదరాబాదు, ఫిబ్రవరి 11 (పి యస్. యస్)

రాజస్థాన్ కవులకు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘంవారు ఈ నెల 12 వ తేదీ రాత్రి గం. 7-30 నిలకు సుల్తాన్ బజార్. ఆర్యసమాజ్ కార్యాలయంలోని వినాయక్‌రావు హాల్‌లో సన్మానం చేస్తారు.

వినాయకుడి వీణ

"నీతి-న్యాయం" నాటకపై ఒక అర్జీ

ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్రశాఖ పెద్దలకు యీ క్రింది దస్కతుదారు పెట్టుకుంటున్న అర్జీ:

అర్జీ సకళ్లు రాష్ట్రంలోని ఉన్నత న్యాయమూర్తులకూ, న్యాయశాఖ అమాత్యులకూ, పోలీసు కమీషనరుగారికి ఈ శీర్షికా ముఖంగా పంపించడమైనది.

అయ్యా!- వాలుగురోజులనుండీ మన అనుగు రాజధానిలో, రవీంద్రభారతి మందిరంలో. 28 వ ఆంధ్ర నాటక కళా పరిషత్తు నాటక పోటీలు జరుగుతూన్నట్లు పెద్దలు తమరికి తెలిపి ఉండవచ్చునని భవదీయుడు భావించి, నమస్కరించి వ్రాయుచుంది;

అయ్యా! తమలో ఎవరైనా మొన్న ఆదివారం సాయంత్రం పైన పేర్కొన్న చోట ప్రదర్శించబడిన "నీతి-న్యాయం" అనే నాటిక చూడడం తటస్థించిందా? వేసినవారు విఎడి అసోసియేషన్ విజయవాడ. నాటకకర్త పేరు నాకు తెలియదు కరపత్రాలలో లేదు. నాటిక ప్రారంభంలో ఎనౌన్స్‌మెంట్లలో చెప్పే ఉంటారుగాని మరిచిపోయాను, క్షమించాలి నాటిక చూశారుగదా, తమరికేమనిపించింది?

* * *

క్లుప్తంగా యిదీ కథ యిది: ఒకానొక జైలులో ముగ్గురు ఖైదీలున్నారు. రాజకీయ ఖైదీలు కాదు సుమండీ! మోసకూనీలూ ఎగ్గురా నేరాలు చేసిన ఖైదీలు అందులో ఒక ఖైదీ డాక్టరు గోగోస్ఫ వైద్యుడు ఐతే జైలు కెందుకు వచ్చారు? మనవి చేస్తున్నా. అతడేం చేశాడంటే మెడికల్ డిగ్రీలూ అవీ లేకుండానే డిగ్రీలున్నాయని చెప్పి లోకాన్ని మోసం చేశాడు డిగ్రీలు లేకుండా డిగ్రీలున్నాయంటూ చలామణి కావడం దగా కనుక, మరి దగా చేయడం నేరం కనుక, సర్కారు అతని మీద కేసు పెట్టింది. జడ్జీగారు నాలుగేళ్లు జైలుశిక్ష విధించారు.

అదుగో ఆ దొంగ డాక్టరుగారే ముగ్గురు ఖైదీలలో ఒకడు జైలుగదిలో వచ్చారు చేస్తూ సోక్రటీసువలె నీతి-న్యాయం, ధర్మం, మానవత్వం గురించి గంభీరంగా మాటాడుతాడు. "నేను చేసిన మోసం ఏమిటి? లేని మెడికల్ డిగ్రీలు ఉన్నాయన్నాను ఐతే ఎవరికైనా నష్టం కలిగిందా? ఎన్నో వేల మందికి వైద్యం చేశాను. అందరూ ఆరోగ్యవంతులై నారు. అలా మానవులోకానికి సేవ చేస్తున్న నన్ను జడ్జీగారు అన్యాయంగా, మానవత్వం లేకుండా శిక్షించారు" అంటాడు. అదీ సంగతి తప్పంతా చట్టానిది, ఆ చట్టాన్ని నిలబెట్టిన జడ్జీగారిది.

ఇంతలో ఆ జడ్జీగారే అక్కడికి వస్తాడు ఎదురూ? ఆయన ఏకైక పుత్రుడికి జబ్బుచేసి ప్రాణం మీదకు వచ్చింది. ఇంత విశాల భారత దేశంలో మరి ఏ డాక్టరూ. ఆ జబ్బును కుదర్చలేడు మన ఖైదీ డాక్టరు గారికే ఆ శక్తి ఉంది అంచేత తన కూమారుడి ప్రాణాలు కాపాడి తనకు పుత్రభిక్ష పెట్టమని అంత జడ్జీగారూ జైలులో ఖైదీ కాళ్లపైపడి ఏడుస్తాడు

ఖైదీ నసేమిరా కనికరించడు తన లాంటి వాళ్ళనూ. కోటి కూనీకోరు ఖైదీలనూ జైలులో పెట్టిన చట్టాలనూ. జడ్జీగారిని చేటలతో తిట్టిపోసేసాడు

జడ్జీగారు ఒక్కటే ఏడుపు చట్టం. అలా ఉండబట్టిగాని లేకపోతే అవర ధన్వంతరి వంటి ఆ ఉత్తమ డాక్టరును శిక్షించడం తప్పే నన్నట్లు మాటాడుతాడు.

* * *

కథంతా చెప్పి మిమ్మల్ని విసుగిస్తున్నానా? క్షమించండి - నాటిక చూస్తూంటే నాకే విసుగొచ్చింది. అసలు పాయింటు మనవి చేస్తున్నా. ఆలకించండి:

ఆ డాక్టరు పాత్ర నాటకంలో ధీరోదాత్తంగా, ఆదర్శవంతంగా చిత్రించబడింది నాటక కర్తగారి సందేశం ఏమిటీ అంటే. యిదీ:- అలాంటి ఘన డాక్టరును, లేని డిగ్రీలు ఉన్నాయని మోసం చేసినంత మాత్రాన శిక్షించడం తగదు. కేవలం లోక కళ్యాణార్థం అతడు అలా చిన్న మోసంచేసి, గొప్పసేవ చేస్తున్నాడు గుడిచట్టం అతడిని శిక్షించడం అన్యాయం. అమాత్రం మానవత్వం లేని జడ్జీలు చివరకు గుణపాఠం నేర్చుకుంటారు.

నాటకంలో ఆపరధన్వంతరి గొప్పగా వైద్యం తెలిసినవాడుకాచ్చు. వైద్యం చేసి ప్రజలకు సేవచెయ్యడమే అతని ఉద్దేశమైతే ఎవరూ అభ్యంతరపెట్టరు. అలా సేవతోపాటు బాలుగు రాళ్లు ఆర్జించుకున్నా ఫరవాలేదు కాని, లేని డిగ్రీలు ఉన్నాయని చలామణీకావడం మోసంకాదామరి? మన శిక్షాస్మృతి ప్రకారం అది నేరంకాదా? నైతికంగా అలాంటి మోసం ఏ విధంగా సమర్థనీయం? నేరంచేసిన మోసగాడిపాత్రను ఉదాత్తంగా చిత్రించి, శిక్ష విధించిన జడ్జీ పాత్రను నేరస్థుడిగా చిత్రించడం హర్షించ వలసినదేనా?

* * *

మరొక విషయం: సర్టిఫికేట్లను ఫోర్జరీ చేసి, మెడికల్ డిగ్రీలున్నాయని నమ్మించి సర్వీసులో చేరాడనే అభియోగంతో శిక్ష పొందిన వ్యక్తియొక్క ఉదంతం ఒకటి నిజంగా ఆంధ్ర దేశంలో జరిగినట్లు ఆమధ్య మనం పేపర్లలో చదివాము. బహుశా ఆ కేసు యింకా నడుస్తూండ వచ్చును.

నాటక కర్తగారు ఆ ఉదంతాన్ని పేపర్లలో చదవ లేదనీ దాని గురించి వినలేదనీ సరిపెట్టుకుందాము. కాని సరిగ్గా అలాంటి యితివృత్తాన్నే తీసుకోవడం కాకతాళీయమైనా, చాలావిడూరంగా ఉంది అలాంటి పాత్రను ఆదర్శవంతం చేయడం మరీ విడ్డూరం. ప్రేక్షకులుగా కూర్చున్న పెద్దలకు చాలా మందికి ఆ కేసు జ్ఞానం వచ్చిందంటే. నాటకకర్త తెలియక చేశారనుకోవాలా? తెలిసి చేశారనుకోవాలా?

దేశంలో అమలులో ఉన్న చట్టాలను అపహాస్యం పాలుచేసి అగౌరవ పరచే నాటకాలను ప్రదర్శించ వచ్చునా? అందులోనూ, బహుశా యింకా కోర్టులలో ఉన్న ఒక వాస్తవిక సంఘటనను స్ఫురింప చేస్తూ, "డిగ్రీలు లేకపోయినా, ఉన్నాయని మోసంచేయడం తప్పుకాదు" అనిపించే నాటకాన్ని అనుమతించ వచ్చునా? అటువంటి సాంఘిక వ్యతిరేక ప్రబోధం అవునా కాదా?

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు వ్యాయ మూర్తులు, నాటక ప్రదర్శనను అనుమతించిన పోలీసు కమీషనరు - శ్రద్ధగా పరిశీలించవలసిన నాటిక, అది. కళాపరిషత్తు అధ్వర్యంలో అలాంటి సంఘ వ్యతిరేక ప్రబోధ నాటిక ప్రదర్శితమైన దంటే. పరిషత్తు పెద్దలు మాగన్నుగా ఉన్నారనేగా అర్థం? న్యాయమూర్తులనూ, శిక్షాస్మృతినీ, మెడికల్ డిగ్రీలనూ వెక్కిరించే నాటకమది.

కళా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎం ఆర్. అప్పారావు గారు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా ఉన్నారు. చట్టాలను అపహాసించి. మోసంచెయ్యడమే ఉదాత్తత అనే సందేశ నాటకాలను ఆయన హర్షిస్తారా?

ఇట్లు ప్రేక్షకుడు

గోరాశాస్త్రి.

సెల్లూరు, చిత్తూరు జిల్లాలకు కూడా ధాన్యసేకరణ కార్యక్రమం విస్తరణపై రాష్ట్రప్రభుత్వ యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ. ఫిబ్రవరి 11

ఆంధ్రప్రదేశ్‌లోని నిడు జిల్లాలలో అమలు పరచిన బియ్యం సేకరణ పథకాన్ని నెల్లూరు, చిత్తూరు, జిల్లాలకు కూడా విస్తరింపజేయాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని, మరో రెండు దినాలలో ఈ విషయంపై నిర్ణయం గైకొంటారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. బలరామరెడ్డి నిన్న సాయం కాలం ఇక్కడ తెలిపారు.

శ్రీ బలరామరెడ్డి ఇక్కడ జిల్లా వ్యవసాయ శాఖవారు ఏర్పాటు చేసిన వ్యవసాయ పౌర అభినందన దినవానికి ప్రారంభోత్సవం చేశారు. 1959లో ఉన్న స్థాయికంటే బియ్యపు ధరలు చాల పడిపోవుటచే రైతులు ప్రొక్యూర్‌మెంటును అమలు పరచాలని విజ్ఞప్తి చేసినందున ఈ చర్యను గూర్చి ఆలోచిస్తున్నారని మంత్రి అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని బియ్యం మిల్లుల యజమానులు జిల్లాలో ప్రభుత్వం అమలు పరచిన సేకరణ పథకానికి కియా రూపంగా తోడ్పడడంలేదని వారు తమవిచారాన్ని వెలిబుచ్చారు. సరుకులు త్వరలో విడుదలగావుంటే రైతులకు చాల ఇబ్బంది కలుగుతుంది. విశాఖ పట్నం జిల్లాలోని వ్యవసాయోత్పత్తులను గూర్చి మాట్లాడుతూ ఆ జిల్లాకు 52 లక్షల టన్నుల రసాయినిక ఎరువుల అవసరంఉన్నదనీ, అవి సరఫరా చేసినట్లైతే మూడో ప్రణాళికా కాలంలోనే ఈ సమస్య పరిష్కారమైపోతుందని మంత్రి అన్నారు. ఈ ఉత్సవాన్ని ఏర్పాటుచేసిన జిల్లా వ్యవసాయ శాఖాధికారులను అభినందిస్తూ ఇతర జిల్లాలలో కూడా ఈ విధమైన సమావేశాలు ఏర్పాటుచేసి వ్యవసాయానికి సంబంధిన సమస్యలూ వానిని పరిష్కరించడానికి ప్రభుత్వం గైకొన్న పరిశోధక, అభివృద్ధి చర్యలనూ గూర్చి ప్రజల్లో ప్రచారం కావించాలని వారన్నారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథరెడ్డి వ్యవసాయ—పౌర అభినందన దినపు ఉద్దేశాలను వివరించారు, దాదాపు పరిశ్రమలన్నీ ఏదోవిధంగా వ్యవసాయంపైననే ఆధారపడి ఉన్నాయనీ, కాని చాలా కొద్ది మంది మాత్రమే యీ వ్యవసాయానికి దేశజీవితంలోగల ప్రాముఖ్యాన్నిఅవగాహన చేసికొని గుర్తించారనీ వారన్నారు. ఈ విషయంవల్ల ప్రజాదృష్టిని ఆకర్షించి గ్రామీణ జిల్లా రైతులలో వ్యవసాయానికి సంబంధించిన అభివృద్ధి కరవిధానాలను గూర్చి ప్రబోధం కలిగించడం కోసమే వ్యవసాయ శాఖ ఈజాతి ఈ ఉత్సవం ఏర్పాటు చేశారని వారు తెలిపారు.

మేలు రకమైన అధికోత్పత్తులను సాధించడం కొరకు వ్యవసాయాన్ని వైజ్ఞానిక విధానంలో నిర్వహించాలని రైతాంగానికి నచ్చచెప్పే ప్రచారసాధనంగా వ్యవసాయ పౌర అభినందన దిన నిర్వహణను రూపొందించిన పశ్చిమ గోదావరిలోని వ్యవసాయ విస్తరణ సలహాదారు శ్రీ అరల్ ఐ. జేకన్‌ను శ్రీ విశ్వనాథరెడ్డి ప్రశంసించారు

శ్రీ అరల్ ఐ. జేకన్ వ్యవసాయంలో ఆధునిక విధానాలను అవలంబించే అవసరాన్ని గూర్చి తెలుపుతూ విదేశాలనుండి జరిగే దిగుమతులకు బదులు పెరుగుతున్న జనాభా మొత్తపు పోషక అహారపదార్థల అవసరాలను తీర్చునట్లుగా భారత దేశం స్వయంకృషిలోని ఉత్పత్తులను పెంచికోవలసి ఉన్నదని అన్నారు.

కలెక్టరు శ్రీ యస్. ఏ. కరీమ్ మాట్లాడుతూ ఆధునిక వైజ్ఞానిక వ్యవసాయ పద్ధతుల పట్ల ప్రజల్లో ప్రబోధం కలిగించేందుకు సమితి ప్రతి పంచాయతీ సమితిలోనూ మరో వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీ బలరామరెడ్డి ఇతర ఆతిథులూ దీనికి ముందు పాలనరఫరా పథకపు ప్రత్యేకాధికారి శ్రీ డి. సంజీవరెడ్డి వెంబడి విజయవాడలోని పాల సరఫరా కేంద్రంకొరకు ఎన్నికకైన స్థలాన్నీ గన్నవరంలోని సెమెంట్ బ్యాంకునూ దర్శించారు.

1961-62లో జరిగిన జిల్లాస్థాయి పంటల పోటీలో గెలుపొందిన వారికి మంత్రి బహుమతులను పంచి పెట్టారు.

సింగరేణి గనుల వ్యాగన్ అవసరాలపై రైల్వే ఉపమంత్రి పరిశీలన

విజయవాడ, ఫిబ్రవరి 11 (పి.టి.ఐ.)

కొత్తగూడెంవద్ద నున్న సింగరేణి గనుల బొగ్గును ఎగుమతి చేయడానికి తృతీయ ప్రణాళికాంతానికి ఇప్పటికంటె రెట్టింపు కంటె ఎక్కువ వాగన్లు అవసరమవుతాయని రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేటిరాత్రి ఇక్కడ అన్నారు.

నేటి రాత్రి ఇక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సింగరేణి గనులకు వ్యాగన్ల అవసరాలను పరిశీలించే నిమిత్తం ఆయన నేటి ఉదయం కొత్తగూడెం సందర్శించారు.

సంవత్సరానికి ప్రస్తుతం 80 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతున్న ఈ గనులలో తృతీయ ప్రణాళికాంతానికి 60 లక్షల టన్నులు ఉత్పత్తి అవగలదనీ, అందువల్ల అప్పుడు రోజుకు 750 వ్యాగన్లు అవసరమవుతాయనీ ఆయన అన్నారు. ప్రస్తుతం 880 వ్యాగన్లు మాత్రమే అవసరమవుతున్నాయి విద్యుద్బాదక కేంద్ర నిర్మాణానంతరం 800 వ్యాగన్లు అవసరమవుతాయని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఆఫ్రికన్ జాతీయ నాయకులపై నేరారోపణలు

సాలిస్‌బరీ దక్షిణరోడీషియా ఫిబ్రవరి 11 (రాయిటర్)

ఇక్కడ నిషేధింపబడిన ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గంలోనుండే సభ్యుడు శ్రీ జార్జిన యాన్ డోరాపై శాంతి భద్రతలరక్షణ చట్టంక్రింద నేరారోపణ చేశారు. ఇవాళే ఆయనను కోర్టులో హాజరు పరుస్తున్నారు.

నిషేధింపబడిన మరో సంస్థ జింబాబ్వే ఆఫ్రికన్ పీపుల్స్ యూనియన్ ప్రాంతపు మాజీ నాయకుడు శ్రీ జోషువా ఎన్ కోమోపై కూడా పై విధంగానే నేరారోపణ చేశారు.

శ్రీ ఎన్ కోమో శ్రీ డోరోతో పాటు మరో ముగ్గురు ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు సభ్యులు ముగ్గురు శ్రీ జేమ్స్, చికెరెమా, శ్రీ మారిస్ న్యాగుంబో డాక్టర్ డేనియల్ మడజింబాసుతోపైకూడా పై విధంగా నేరారోపణ జరిగింది.

ఆసియాఆఫ్రికా రాజ్యాల విమోచనోద్యమాలు

సమన్వయం అవసరమని మోషీ మహాసభ తీర్మానం

మోషీ టాంగనీకా ఫిబ్రవరి 11 (ఎ.ఎఫ్.పి.)

ద్విబిధ ఆసియాఫ్రికా దేశాలలో సాగుతున్న జాతీయ విమోచనోద్యమాల మధ్య సమన్వయం సాధించాలని జాతీయ విమోచనం కోసం ఉద్యమాలు సాగుతున్న ప్రతి దేశంలోను ఐక్య సంఘటనలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆసియాఫ్రికా సమైక్యతా మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఆసియాఫ్రికా దేశాల సంపూర్ణ స్వాతంత్ర్య సాధనకు సమైక్యపోరాటం సాగించడం ప్రాథమిక ఆవశ్యకతగా మహాసభ తీర్మానం సూచించినది. వలసతత్వం, సామ్రాజ్యవాదం, వలసతత్వ నూతన రూపాలకు వ్యతిరేకంగా ప్రతి ఘటనను తీవ్రతరం చేయడం తరువాతి కార్యక్రమం.

స్వతంత్ర దేశాల సహాయం

ఇంకా స్వాతంత్ర్యం సాధించని దేశాలలో ప్రజాపోరాటాలకు ఆసియా-ఆఫ్రికాలోని స్వతంత్ర దేశాలు సైనిక ఆర్థిక నైతిక సహాయాలు సమకూర్చ, డమేగాక ఆదేశాలవారికి శిక్షణ సౌకర్యాలు కూడా కలుగజేయాలని తీర్మానం పేర్కొంటున్నది

ఇజ్రాయిల్ నుండి జోర్డాన్ ను ఉద్యమరూపంలో ప్రాబల్యానికి ప్రయత్నిస్తున్న నూతన వలసతత్వం నుండి జాగ్రత్తగా ఉండాలని తీర్మానం హెచ్చరించినది. జాతీయవిమోచనోద్యమాలలో పాల్గొంనందుకు వలస ప్రభుత్వాల దరుసనీతికి దౌష్ట్యాలకు గురైన ఉద్యమకారులకు రాజకీయ శరణ్యావకాశాలు కల్పించాలని కూడా తీర్మానం కోరింది.

బ్రిటన్‌పై చర్చలప్రతిపాదన

బ్యూనోస్ లో తిరుగుబాటు ప్రారంభించిన ప్రతిపక్షవర్గ కారులను అణచి వేయడానికి బ్రిటన్ సైనికదళాలను తరలిస్తున్నందుకు మహాసభ తనతీవ్ర నిరసనను తెలియజేస్తూ బ్రిటన్ పై చర్యలు గైకొనాలని ఆసియాఫ్రికా దేశాలకు ప్రతిపాదన చేసింది.

సమితిపై ఆరోపణ

ఐక్యరాజ్య సమితి అమెరికా సామ్రాజ్యవాద పరిధ్యాప్తికి ఒక సాధనంగామాత్రమేఉపయోగపడుతున్నదని సమితి "సంపూర్ణజ్ఞాన" ఎంతైనా అవసరమనికూడా మోషీ మహాసభ తీర్మానంలో పేర్కొంటున్నది.

మలేషియా సమాఖ్య ఏర్పాటు ప్రతిపాదనను గురించి ఆమోదించిందిన తీర్మానంలో ప్రజా భీష్టాలకువిరుద్ధంగా సామ్రాజ్య వాదులు తమ ఏజెంట్ల సహాయంతో బ్రూనిస్టులపై రుద్దుతున్న ఈ ప్రతిపాదనను ఖండించడం జరిగినది సమాఖ్య ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవ కారులకు సహాయ పడాలని కూడా తీర్మానం ద్వారా కోరడమైనది.

కాశీ మంథన్

ప్రభుత్వం గుర్తింపు

నూతనంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్న కాశీ మంథన్ (ఉత్తర బోర్నియో) ప్రభుత్వాన్ని ఆసియాఫ్రికా దేశాలు గుర్తించాలని కూడా మోషీ మహాసభ తీర్మానించినది.

శ్రీ అయూబ్ ఖాన్ తో అమెరికా విలేకరి ఫిలిం ఇంటర్వ్యూ వ్యవహారం

చిత్రాన్ని చెరిపారన్న ఆరోపణల ఖండన

కరాచీ. ఫిబ్రవరి 11 (రాయిటర్)

ఒక అమెరికన్ విలేకరి ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ తో ఇంటర్వ్యూ జరుపుతూ ఉండగా తీసిన చిత్రాన్ని ప్రభుత్వ కార్యాలయం ఉద్దేశ పూర్వకంగా చెరిపి వేసిందన్న ఆరోపణలు కేవలం నిరాధారమని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించినది.

న

మార్చి 12 నుండి కలకత్తాలో తిరిగి సమావేశం

కరాచీ చర్చలపై సంయుక్త ప్రకటన

కరాచీ ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

ఇండియా-పాకిస్తాన్ మంత్రుల స్థాయిన ప్రారంభమైన మూడవ వరుస చర్చలు పరిసమాప్తి కావటంతో సంయుక్త ప్రకటన జారీచేస్తూ, నాలుగవ వరుస చర్చలు మార్చి 9 నుండి మార్చి 12వరకు కలకత్తాలో జరుపడానికి ఉభయదేశాల ప్రతినిధివర్గాలు అంగీకరించినట్టు తెలియజేయడం జరిగింది.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి సంబంధించిన వివిధాంశాలను ఉభయ దేశాల ప్రతినిధివర్గాలు పరిశీలించాయని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

ఈ అంశాన్ని గురించి ఇంకా పరిశీలన సాగించవలసి ఉన్నదని ఉభయ ప్రతినిధి వర్గాలు అంగీకరించాయని సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది

భారత ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ స్వరణ్ సింగ్ పాక్ ప్రతినిధి శ్రీ భుట్టోను చర్చల నిమిత్తం మార్చి 9 వరకు కలకత్తాకు రావలసిందిగా ఆహ్వానించారు.

సంయుక్త ప్రకటన పూర్తిపాఠం క్రిందివిధంగా ఉన్నది:

"కాశ్మీర్ ఇంకా తదితర అనుబంధ విషయాలపై ఉభయదేశాలకు మధ్య గల విభేదాలను తొలగించుకోవడం ద్వారా పరస్పరశాంతి సామరస్య సాధనాప్రయత్నాలను పునఃప్రారంభం చేయాలని 1962 నవంబరు 29 నాడు ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ప్రధాని నెహ్రూ సంయుక్త ప్రకటన చేశారు.

ఆ నిర్ణయాన్ననుసరించి పాక్ మంత్రి వర్గ సభ్యుడు శ్రీ జుల్ఫికార్ అలీఖాన్ భుట్టో భారత రైల్వేశాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ మధ్య మొదట రావల్పిండిలోనూ, తరువాత ఢిల్లీలోనూ చర్చలు జరిగాయి.

తరువాతి చర్చలు కరాచీలో జరుపడానికి ఉభయ ప్రతినిధివర్గాలు అంగీకరిస్తూ సంయుక్త ప్రకటన జారీ చేయడం జరిగింది.

అంగీకృత కార్యక్రమానుసారం చర్చలకోసం శ్రీస్వరణ్ సింగ్ తమసలహాదారులతోపాటు ఫిబ్రవరి 7 న కరాచీకి చేరుకున్నారు.

శ్రీ స్వరణ్ సింగ్ ఫిబ్రవరి 8 న కాయిదేఆజం మొహమ్మదలీ జిన్నా సమాధిపై పుష్పగుచ్ఛాన్ని ఉంచారు. తరువాత పాకిస్తాన్ విదేశాంగ శాఖ మంత్రి శ్రీ జుల్ఫికార్ అలీ ఖాన్ భుట్టోను కలుసుకున్నారు.

ఫిబ్రవరి 8 న ఉభయప్రతినిధివర్గాలు సలహాదారులతో పాకిస్తాన్ స్టేట్ బ్యాంకులో సమావేశమైనారు. ఆ తరువాత వరుసగా అనేక సమావేశాలు జరిగినవి. ఆ సమావేశాల సందర్భంలో మంత్రులకు వారి ప్రధానసలహాదారులు సాయపడారు. కాశ్మీర్ సమస్య పరిష్కారానికి సంబంధించిన వివిధాంశాలను గూర్చి సలహా దారులు వేరుగా సమావేశమై వివరంగా పరిశీలించారు.

ఈ అంశాల గురించి ఇంకా పరిశీలన సాగించ వలసిన అవసరం ఉందని ఉభయ ప్రతినిధి వర్గాలు అంగీకరించినవి తరువాతి సమావేశం కలకత్తాలో మార్చి 9నుండి 12వరకు జరపడానికి అంగీకరించ వలసిందిగా శ్రీ స్వరణ్ సింగ్ ఆహ్వానించగా శ్రీ భుట్టో అందుకు తమ అంగీకారాన్ని తెలిపారు.

శ్రీ స్వరణసింగ్ ఆయన సలహాదారులు ఇవాళ ఉదయం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు.

ఈ నెలాఖరుకు 4 కోట్లు మించి రక్షణ నిధి వసూలు

హైదరాబాదు ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

జాతీయ రక్షణనిధి సేకరణ విషయంలో రాష్ట్రం తన లక్ష్యాలను అధిగమించి ఈ నెలాఖరులోగా విరాళపు మొత్తం 4 కోట్ల రూపాయలకు చేరుకోగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి నేడు ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

రక్షణనిధికి ఇప్పటికే రొక్కరూపంలో 3 కోట్ల రూపాయలకు మించిపోగా వని అన్నారు

రక్షణ నిధికి రాష్ట్రంలోని ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద మొత్తాలలో విరాళాలను ఇవ్వడం గర్వకారణమైన అభిలషణీయమైన విషయమని అన్నారు

ప్రభుత్వం చేసున్న రక్షణ ప్రయత్నాలకు కూడా ఈ విధంగా ప్రజలు ఉత్సాహంతో తమ సహాయ సహకారాలను అందించగలరని కాము ఆశిస్తున్నామని అన్నారు).

ఇరాక్‌లో ఘర్షణలు

టెహరాన్ వార్తలు

టెహరాన్ ఇరాన్ ఫిబ్రవరి 11

ఇరాక్ కమ్యూనిస్టులకు నూతన ప్రభుత్వ దళాలకు మధ్య సంఘర్షణ సాగుతున్నటు ఇరాక్ సరిహద్దునిట్టణాల నుండి అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది నిన్నటి దినం సాయుధులైన కమ్యూనిస్టులు బాస్రా పెలుపై దాడి జరిపారని తెలుస్తున్నది ఉన్న 150 వేల మంది కమ్యూనిస్టులను వేరస్థులను పడిపించడానికి యత్నించారని ఈ వార్తలు తెలుపుతున్నవి

యస్. ఇ. ఓ. లను తొలగించరాదని ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు ఫిబ్రవరి 11(ఏ ఎన్.ఎస్)

పంచాయతి సమితిల్లోని సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజరులను తొలంగించరాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

ఈ ప్రభుత్వ నిర్ణయానికి వారితో మాన్ని తెలుపుతూ ప్రభుత్వం సాంఘిక (వయోజన) విద్య కొరకు ఒక పటిష్టమైన విధానాన్ని రూపొందించాలని కౌన్సిల్ సభ్యులు రాఘవాచారి అన్నారు.

ప్రభుత్వం సాంఘిక విద్యాప్రణాళికానికి అంతగా ప్రాముఖ్యం చూపడం లేదని దీనివల్ల రాష్ట్రంలో వయోజనుల సంఖ్య 1931 లెక్కల ప్రకారం 21.2 శాతం మాత్రమే ఉన్నదని. అఖిల భారత స్థాయిలో మనరాష్ట్రం విద్యా విషయకంగా 15 వ స్థానానికి జారిపోయిందని వారు అన్నారు

సాంఘిక విద్యాధికారుల ఉద్యోగాలను నిలిపియుంచినంత మాత్రాన జరిగే దేమీ లేదని ప్రభుత్వం ఒక ప్రత్యేకాధికారిని నియమించి సాంఘిక విద్యను పునర్వ్యవస్థీకరించాలనీ వారు తెలిపారు. ఇది కాక ఎస్.ఇ.ఓ.ల విధులు గ్రామీణ వలంటీరు దళాలూ, డిఫెన్స్ లేబర్ బ్యాంకుల పథకాలకు తోడ్పడం వరకే పరిమితమై ఉండ కూడదని వారు తెలిపారు.

సిలోన్‌కు చైనా బస్సులు

కొలంబో. ఫిబ్రవరి 11 (ఎ పి.)

ప్రభుత్వయాజమాన్యాన నడిచేబస్సు సర్వీసుల నిమిత్తం కమ్యూనిస్టు చైనా నుండి ఐదు లేక ఏడు బస్సులకు ఆర్డరు ఇవ్వవలసిందని సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో భండారు నాయకే జాతీయ సర్వీసుల మంత్రిని కోరినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆమె ఇటీవల చైనాను సందర్శించిన సందర్భంలో అక్కడి బస్సులను చూడటం సంభవించిందని, అవి చాలా కాలం మనడమే గాక, పొడవరల్లో లభించగలవని, జాతీయ సర్వీసుల మంత్రి శ్రీ సిరివర్ధేనాతో చెప్పారని ఈ వర్గాల వారు అన్నారు

చెలాపూర్ గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన

వరంగల్, ఫిబ్రవరి 11

ములుగు తాలూకాలోని చెలాపూర్ గ్రామం ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు ప్లానింగ్ పంచాయత్‌రాజ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నిన్న శంకుస్థాపన చేశారు.

అనంతరం మంత్రి వర్గసంగిస్తూ ఆహారోత్పత్తిని పెంచవలసిన అవశ్యకత నొక్కి చెప్పారు. గ్రామాలలోని లేబర్ బ్యాంక్‌లు అత్యంత ప్రధాన పాత్ర నిర్వహించవలసి వుందని ఆయన అన్నారు

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో పంచాయతీలు సమితుల బాధ్యతలు పెరిగినాయని మంత్రి చెప్పారు. దేశంలో జరుగుతున్న యుద్ధ సన్నాహాల గురించి ప్రజలకు వాస్తవ పరిస్థితి అవి తెలియజేయవలసి వుందని మంత్రి అన్నారు.

తిరుపతికాలేజి ప్రిన్సిపాల్ పిటిషన్ హైకోర్టులో త్రోసివేత

హైదరాబాదు, ఫిబ్రవరి 11

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ హోంశాఖ కార్యదర్శులు హిందూ దేవాదాయకమిషనర్ తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, వెంకటేశ్వర కాలేజి మాజీ ప్రిన్సిపాల్ శ్రీ రామారావుకు వ్యతిరేకంగా శ్రీ వెంకటేశ్వర కాలేజీ ప్రస్తుత ప్రిన్సిపాల్ శ్రీ వాగయ్య దాఖలు చేసుకొన్న కోర్టుధిక్కార నేర దరఖాస్తును హైకోర్టు డివిజన్ బెంచ్ త్రోసివేసినది.

మహారాష్ట్రలో ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సు హెచ్చింపు

బొంబాయి ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

మహారాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 55 ఏళ్ల నుండి 58 వరకు పెంచారు. కేంద్ర ప్రభుత్వంకూడా తన ఉద్యోగులకు ఇట్టి సౌకర్యమే కలిగించింది

"మలేసియా ఏర్పాటుయత్నాలు కొనసాగిస్తే యుద్ధం రావచ్చు"

మలయా ప్రధానికి ఇండోనేషియా విదేశాంగ మంత్రి హెచ్చరిక

జకార్తా ఫిబ్రవరి 11 (ఎ ఎఫ్.పి)

మలేసియా ఏర్పాటు పథకాలను మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ కొనసాగించే పక్షంలో ఇండోనేషియా మలయాల మధ్య యుద్ధం సంభవించవచ్చని ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టరు సుబాండ్రియో నేడు హెచ్చరించారు

తమ నివాసవద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విదేశపత్రికా విలేకరుల గోష్ఠిలో వ్యవహరిస్తూ ఆయన పై హెచ్చరిక చేశారు

కావాలని ఇండోనేషియా ప్రతికూల చర్యలు చేస్తున్నదనీ, సుకర్నో ప్రభుత్వాన్ని అపకీర్తిపాలు చేయడానికి చేయగలిగినదంతే చేస్తున్నారనీ టుంకు అబ్దుల్ రహమాన్ పై ఆయన ఆరోపించారు

"మా పరిహద్దులలో గల మలేసియాకు నాయకత్వం వహించే మలయాతో సరిహద్దు సంఘటనలు సంభవించవచ్చు యుద్ధంరాకుండా చేయడం కష్టమే" అని అన్నారు.

మలేసియా ఏర్పాటుకు ఇండోనేషియా అంగీకరించదనీ, ఎందువల్ల నంటే తమకు విద్రోహం తలపెట్టే మలయాతోబోర్నియో ఇతర పొరుగు రాజ్యాలూ ఏకం కావడం తమ కిష్టం లేకనని ఆయన అన్నారు

"అమిత్ర దేశమైన మలయాతో సరిహద్దులుగల మాకు సాయుధ సంఘర్షణ సంభవించకుండా ఎలా నివారించగలమో నాకు అర్థం కాదు" అని ఆయన అన్నారు

ఏ దేశము కూడా యుద్ధం ప్రకటించక పోవచ్చుననీ పరిహద్దు సంఘటనలు మాత్రం జరగ వచ్చనీ ఆయన అన్నారు.

కంబోన్మెంట్ బోర్డుకు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాదు, ఫిబ్రవరి 11

సికింద్రాబాదు కంటోన్మెంట్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్రీ పి. ఆర్. సుందరం స్థానే శ్రీ అహుల్ వాలియా నియమితులైనారు.

శ్రీ సుందరం మిలిటరీ ఎస్టేట్ ఆఫీసరుగా బదిలీఅయినారు.

మెదకు జిల్లా గ్రామంలో విమాన ప్రమాదం

రెండు దినాలలో రెండవ దుర్ఘటన

హైదరాబాదు, ఫిబ్రవరి 11 యు యన్ ఐ.

నేటి ఉదయం అభ్యాసం కొరకు ఎగిరిన ఒక (ఐ ఎఫ్) వాంపైర్ విమానం ఇక్కడికి ముప్పై మైళ్ళ దూరాన ఉండే మెదకు జిల్లాలో నిగవండ్లపల్లి గ్రామం వద్ద కూలిపోయింది.

దానిలో ఉండిన ఒకే ఒక వ్యక్తి విమాన శోధకుడుబయటికి దూకాడు

రెండు రోజులలో ఇది రెండవ విమాన దుర్ఘటన

నిన్న హైదరాబాద్ ఫ్లయింగ్ కబ్బు వారి హిందుస్థాన్ విమాన సంస్థకు చెందిన ఒక "పుష్" విమానం ఇబ్రాహీం పట్నంలో ఒక చెరువులో పడిపోయి దాని పైలట్ మరణించాడు

పైలట్ శవాన్ని బాలర్లు నేటి ఉదయం బయటికి తీశారు.

విమానం కొరకు ఇంకా వెతుకుతూనే ఉన్నారు. విమానపు పైలటు హామీద్ రజాఖాన్ అనే స్థానిక కళాశాలలో చివరి సంవత్సరపు విద్యార్థి యన్. సి. సి. విమాన శాఖలో అతడు శిక్షణ ముగించుకొని పైలట్‌గా పని చేయడానికి యోగ్యతను సంపాదించుకొన్నారు.

కృష్ణానదిలో మిగులు నీరుకై మద్రాసు ఒత్తిడి

మద్రాసు ఫిబ్రవరి 11 (పి. టి. ఐ)

మద్రాస్ రాష్ట్ర ఇరిగేషన్ సౌకర్యాలకు, నగరంలో నీటి సరఫరా అభివృద్ధికీ కృష్ణలోని మిగులు నీటిని తమ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్రమంత్రి శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రహీంతో చర్చలు జరిపినందర్భంలో మద్రాస్ ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావచ్చని తెలుస్తున్నది

కృష్ణా, గోదావరి నదులలోని మిగులునీటి పంపిణీపై మహారాష్ట్ర మైసూర్ ప్రభుత్వాలతో కేంద్రమంత్రులు శ్రీ ఇబ్రహీమ్, శ్రీ ఒ ఎ అలగేశన్ లు ఈవరకే చర్చలు జరిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రభుత్వంతో వారు చర్చలు జరుపుతున్నారు.

మద్రాస్ నగరంలోని నీటికొరతను నివారించగల మిగులునీరు కృష్ణలో లభ్యం అవుతుందనే మద్రాస్ ప్రభుత్వ అభిప్రాయంతో గుల్జారీ కమిషన్ ఏకీభవించినట్టు తెలుస్తున్నది.

గినీలో పోర్చుగీస్ సైనికుల అత్యాచారాలు

కొనాక్రి (గినీ) ఫిబ్రవరి 11 రాయిటర్

ఇటీవలి సంఘర్షణలలో పోర్చుగీసు గినీ తిరుగుబాటు దారులు 130 మంది పోర్చుగీస్ సైనికులను చంపివేశారని ఇక్కడ ఉన్న పోర్చుగీస్ గినీ దౌత్య బృందం ప్రకటించింది

స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రతరం చేస్తున్నట్టు ప్రకటన పెర్కొంటున్నది పోర్చుగీస్ సైనికులు గతరాత్రి సంఘర్షణలలో తిరుగుబాటు దారుల ఘాటికి తట్టుకోలేక గ్రామాలను తగులబెట్టి ప్రజలను చిత్రవధ చేశారని ఆ ప్రకటన వివరించింది.

సికింద్రాబాద్‌లో కలరా నిరోధక చర్యలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్ ఫిబ్రవరి 11

సికింద్రాబాదు. కంటోన్మెంటు ప్రాంతాలలో కలరా లేదు బోయ్‌గూడాలోని మునిసిపల్ అంటువ్యాధుల ఆస్పత్రి ఖాళీగా ఉంది.

డయేరియా వ్యాధితో బాధపడుతున్నారనీ అనుమానంపై ఆస్పత్రిలో చేర్చిన ఇద్దరిని విడుదల చేశారు.

ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ గోవిందరామన్ పర్యవేక్షణలో అన్ని వార్డులలో తిరుగుతూ, వ్యాధినిరోధక చర్యను గైకొంటున్నారు

కంటోన్మెంట్ బోర్డు వైద్యశాఖాధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

నూతనఇరాక్ ప్రభుత్వ విదేశాంగ విధానం

బాగ్దాద్ ఫిబ్రవరి 11 (ఎ యఫ్ పి.)

తటస్థ విధానం. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం అరబ్ దేశాల మధ్య సమైక్యతా సాధనకు కృషిచేయడమే ఇరాక్ నూతన ప్రభుత్వ విదేశాంగ విధానమని నేడొక ప్రకటనలో తెలియపరచారు.

విదేశాంగశాఖ ప్రకటనను సమాచారశాఖ విడుదలచేసింది. దాని ని బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

ఆ ప్రకటన క్రింది విధంగాఉంది:

1. మన సంబంధాలను అంతర్జాతీయ ఒడంబడికలను గౌరవించడం
2. ఐక్యరాజ్యసమితి ఆశయాలను గౌరవించడం.
3. నూతన రూపాలలో తల ఎత్తుతున్న సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించడం.
4. తటస్థ విధానం. బాండుంగ్ సమావేశ సూత్రాలను అనుసరించడం.
5. అరబ్ దేశాల మధ్య సమైక్యత సాధనకు నూతనకృషి.
6. పాలస్తీనా విమోచనం.
7. ముస్లిం దేశాలు, మిత్రదేశాలతో సంబంధాలను దృఢతరం చేయడం.

పోర్చుగల్‌పై ఆంక్షలు విధింపు

మోషీ మహాసభ తీర్మానం

మోషీ టాంగనీకా ఫిబ్రవరి 11 (ఎ. పి)

పోర్చుగీసు వలసలకు అన్నిరకాల సహాయాలను నిలిపివేసి పోర్చుగల్ ను ఆర్థికంగానూ, రాజకీయ వర్గంగానూ బహిష్కరించాలని ఇప్పుడు ఇక్కడ సమావేశమవుతున్న ఆఫ్రికా ఆసియా దేశాల మహాసభ కోరింది.

మొజాంబిక్, అంగోలాలలో పోర్చుగీసువారు జరుపుతున్న దమన నీతిని ఖండిస్తూ, మహాసభ ఆమోదించిన అష్ట సూత్ర తీర్మానంలో పై విధంగా కోరారు

ఇజ్రాయిల్ శాంతి వ్యతిరేకత

ఇజ్రాయిల్ దేశం మధ్య ప్రాచ్యంలోనేకాక మొత్తం ప్రపంచపు శాంతి భద్రతలకే ప్రమాదకరంగా వ్యవహరిస్తున్నదని తీవ్రంగా ఖండించింది ఆఫ్రికా, ఆసియా దేశాలన్నీ ఇజ్రాయిల్‌తో చేసికొన్న ఒప్పందాలను అన్నింటిని రద్దు పరచుకోవాలని మహాసభ కోరింది

క్యూబా ప్రజలకు అభినందన

మరో తీర్మానంద్వారా మహాసభ "అమెరికా సామ్రాజ్యవాదం నుండి విముక్తి చెందడానికి క్యూబా ప్రజలు సాగించుతున్న ధైర్యవంతమైన పోరాటానికి అత్యంత సంతృప్తిని" ప్రకటించింది.

'పొరుగు రాష్ట్రంలో కేరళ విలీనప్రతిపాదన లేనేలేదు'

త్రివేండ్రం ఫిబ్రవరి 11 (పి.టి ఐ.)

పొరుగు రాష్ట్రాలలో దేనిలో ఒక దానిలో కేరళం విలీనంచేయాలని అధికారికంగా కాని లేక అనధికారికంగా కాని ఎట్టి ప్రతిపాదనలేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నేడు ఇక్కడ అన్నారు.

శ్రీ షా తమకు తామే చెప్పుకొని దానిపై తమ అభిప్రాయాలపై ప్రకటించుకుని వుంటారని శ్రీ శంకర్ అన్నారు.

మద్రాస్‌లోనేని కాక మైసూర్‌లో కాని కేరళను విలీనం చేయాలనే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె కె. షా ప్రతిపాదనలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఒక సంస్థగా కాంగ్రెసు ఇటువంటి విషయాన్ని పరిశీలించనేలేదని శ్రీ శంకర్ అన్నారు,

మద్రాసులో కాని లేక మైసూర్‌లో కాని కేరళను విలీనం చేయడం ఆచరణయోగ్యం అవునా కాదా అనూలేక వాంఛనీయమా కాదాఅనీ ప్రశ్నించగా "అసలు ఈ ఆలోచనే నాకు లేదు" అని ఆయన సమాధానమిచ్చారు.

ఇటువంటి ప్రతిపాదనకు కేరళ ప్రజలు ఆంగీకరిస్తున్నారనే శ్రీ షా అభిప్రాయాన్ని ప్రస్తావించగా ఆయన ఇలా అన్నారు." ఈ విషయం ఆలోచించిన వాళ్ళని కొంత మందిని ఆయన చూసిఉండవచ్చు కాని రాష్ట్రంలో ఈ ఆలోచనేలేదు ఇటువంటి ఆలోచనే రాష్ట్రప్రజలు ఏనాడూ వ్యక్తపరచలేదు."

శ్రీ షా సూచనవల్ల ఎటువంటి సమస్య ఉత్పన్నం కాలేదని ఆయన అన్నారు.

ఈనెల 18నముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11

కాంగ్రెసు కార్యవర్గ సమావేశం. పౌర సంఘ సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవ రెడ్డి యీ నెల 18వ తేదీ సాయంత్రం బయలు దేరి ఢిల్లీ వెడతారు.

నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ముఖ్య మంత్రిపై విషయం తెలిపారు.



నెల్లూరులో ఈ నెల 7వ తేదీనాడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన దృశ్యం. ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.



మనం ఇప్పుడు చేయవలసినదేదైనా వుందా?

ఉన్నది. మనదేశ ప్రజలను ఉత్తేజపరచిన సమైక్యతాభావం, సాధించి తీరాలనే పట్టుదల, వజ్ర సంకల్పం సడలిపోకుండా, ఈనాడు మనం చేయవలసినది ఎంతైనా వుంది. దృఢ నిశ్చయముతో వ్యక్తిగతముగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో దేశసేవకై అంకితము కండి ● మీ అభిరుచికి తగిన జాతీయ సేవా సంస్థలలో ఐచ్ఛికముగా జేరండి ● జాతీయ నిధులకు విరాళాలివ్వడంలో వెనుకంజ వేయకండి — ఇవి దేశానికి జీవనాడుల వంటివి. దేశ రక్షణ సర్టిఫికెట్లలో మదుపు పెట్టండి ● ఇంటా, బయటా, పనిచేసే చోటా – వృధా చేయడాన్ని దరిజేర నీయకండి ● విలాసాలను వదలి పెట్టండి. అత్యవసరమైన వాటినే కొనండి ● మీ నిత్య జీవితములోను, పనిలోనూ క్రమశిక్షణను పాటించండి.

అప్రమత్తులై వుండండి – దేశ రక్షణ సన్నాహములో పాల్గొనండి

DA 62/F4

వక్ఫ్ బోర్డు రద్దుకు ప్రభుత్వ యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు ఫిబ్రవరి 11

రాష్ట్రంలోని అతి కారికంగా ఏర్పాటైన ముస్లిమ్ వక్ఫ్ బోర్డునురద్దు పరచే విషయమ ప్రభుత్వ పరిశీలిస్తున్నదని అసెంబ్లీ సాక్షాత్కారద్వారా నేడు ఇక్కడ తెలియనట్టింది

ఇటీవలి మూడు నెలల్లో బోర్డు ఆర్థిక పరిస్థితి చాలా అస్తవ్యస్తీకరంగా ఉండి నందువల్ల ఈ విషయంపై ఆలోచించే అవసరం ఏర్పడింది. రాష్ట్రంలోఉండిన కోట్ల కొలది రూపాయల నిలువ గల ఆస్తుల పరిపాలనను బోర్డునిర్వహిస్తున్న ప్పటికీ వాస వానికి అది తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి గురి ఐందనని తెలుస్తున్నది.

వక్ఫ్ ముస్లిం ధర్మాదాయ సంస్థ వార్షిక బకాయిలుగా నిలచిపోయిన ఐదు లక్షల రూపాయల బకాయి మొత్తాలను బోర్డు వసూలు చేయాల్సి ఉన్నది. ఈ బకాయిలను వసూలు చేయడానికి ఇంతవరకూ శ్రద్ధవహించ నందున వచ్చే నెలలో సిబ్బంది జీతాలను చెల్లించడానికికూడా బోర్డువద్ద ధనం లేదు. బోర్డు వార్షిక బడ్జెటు దాదాపు లక్షా యాభై వేల రూపాయల పైగూడుకొని ఉన్నది. బోర్డులో ఉండిన ముగ్గురు రాజకీయాలవల్లా, పరిపాలనా లోపాలవల్లా ఈఆర్థికదుస్థితి ఏర్పడిందని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

శ్యాంసుందర్ విజ్ఞప్తి

అఖిల భారత దళితజాతి సంఘాధ్యక్షులు శ్రీ వి. శ్యామసుందర్ ఒక ప్రకటన చేస్తూ వక్ఫ్ బోర్డులో ఇటీవల జరిగిన పరిణామాలు రాష్ట్రంలోని ముస్లింలందరికీ ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. పరిస్థితులను చక్కబరచేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

సయ్యద్ అబ్దుల్షా సాహెబు విజ్ఞప్తి

దక్షిణ భారతదేశంలోని ముస్లిముల ఆధ్యాత్మికనాయకుడు హజ్రత్ సయ్యద్ అబుల్షా సాహెబు బోర్డు సభ్యులందరూ తమలోని విభేదాలను పరిత్యజించి వక్ఫ్ ఉద్దేశ్యాల సాఫల్యంకొరకు పనిచేయాలని ఒక ప్రకటనచేశారు

రక్షణ నిధికి మధోల్ పంచాయతీ సమితి విరాళం

అదిలాబాదు ఫిబ్రవరి 11
(ఎ. యస్. యస్.)

రాష్ట్ర ప్రణాళికా మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఇటీవల మధోల్ సమితిని సందర్శించిన సందర్భంలో పంచాయతీ తరపున రక్షణ నిధికి రు 27,106లను ఆయనకు సమర్పించారు.

ఈ సందర్భంలో ఆయన పంచాయతీ సమితి సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ నీటి వనరుల అభివృద్ధికి వీలైనంతవరకు అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్గిస్తుందని అన్నారు.

జాతి పునర్నిర్మాణపు పనులపట్ల ప్రజలకు ఉత్సాహాన్ని కల్గించే విధంగా సర్ పంచ్‌లు కృషి సల్పాలని పంచాయతీ సమావేశాలకు వివరణశాఖాధికారులు హాజరవాలని, అంతేకాక నిర్బంధ ప్రాథమిక విద్యా పథకాన్ని విజయవంతంగా అమలు జరుపే విద్యుక్తధర్మం కూడా వారిపైన ఉందని ఆయన అన్నారు.

లేబర్ బ్యాంకు, గ్రామపంచాయితీ దళంవారు, సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ఆయన అన్నారు.

గ్రామీణ నీటి పథకాల పథకాన్ని 1965 నాటికల్లా అన్ని గ్రామాలకు విస్తరింప చేస్తామని అన్నారు.

ముందుగా మంత్రి శ్రీ చెన్నారెడ్డి పంచాయతీ సమితి అధ్యక్షుడు స్వాగతమిస్తూ, నీటి వనరులను వృద్ధిచేయాల్సిన అవసరం ఎంతో కలదని విజ్ఞప్తి చేసారు.

ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులలో ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవా చారి, పరిషత్ చైర్మన్ శ్రీ రంగారావ్ పుల్సీకల్ సభ్యుడు శ్రీ టి నరసింహారెడ్డి, శ్రీ గోపిడి రంగారెడ్డి కూడా ఉన్నారు.

ఇటీవల తిరుపతిలో జరిగిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం

షామీర్ పేట రేంజిలో తుపాకీ కాల్పుల అభ్యాసం

హైదరాబాదు, ఫిబ్రవరి 11

భారత సైనికుల రెజిమెంటు, హైదరాబాదు జిల్లా మేడ్చెల్ తాలుకాలోని షామీర్ పేట రేంజిలో 1968 ఫిబ్రవరి 2వ తేదీ ఉ. 8 గం. ల నుంచి సా. 4 గంటల వరకు తుపాకీ కాల్పుల అభ్యాసం జరుపుతుంది. యీ సందర్భంగా ఏ గ్రామాన్నీ ఖాళీ చేయాల్సిన అవసరం లేదు. కాల్పుల సమయంలో ప్రమాద ప్రాంతంలోకి మనుష్యులు, పశువులు రాకూడదు. యీ రేంజిలో సైనికులు ఉపయోగించిన వస్తువులను యెవరూ తాకరాదు. ప్రేనితూటాలు కనిపించిన యడల వాటి వద్దకు వెళ్ళరాదు. అంతేకాక ఆ విషయాన్ని గ్రామాధికారులకు వెంటనే తెలియజేయాల వారు దగ్గరి పోలీసు స్టేషన్‌కు తెలియ జేస్తారు. ప్రేలని తూటాలు చాలా ప్రమాదకరమైనవి వాటిని తాకినందున ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. ఈ కాల్పుల అభ్యాసం వల్ల వ్యక్తులకు కానీ, ఆస్తికి కానీ నష్టం సంభవించిన పక్షంలో, సైనికుల పెంట ఉండే రెవిన్యూ అధికారికి నష్టపరిహారార్థమై దరఖాస్తు పెట్టుకోవాలి నష్టం జరిగిన తేదీ నుండి వారం రోజులలోపుగా అట్టి దరఖాస్తు అందుపరచాలి. ఆ తర్వాత అందే దరఖాస్తులు స్వీకరించబడవు.

సరిహద్దు రేఖలో ఉన్న గ్రామాలు - ఉప్పరపల్లి, బొమ్మరసపేట, పొన్నాల్, కేశవపూర్, అంకిరెడ్డిపల్లి, గంధినరసంపల్లి, బాబాగూడ, అప్రసపల్లి, యాదార్ పల్లి.

రాష్ట్రంలో రక్తదాన స్వీకరణ కేంద్రాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 11

అత్యవసర పరిస్థితి కారణంగా జనాలు కొరకు ఇచ్చే రక్తదానాలను దిగువ తెల్పిన అనుపత్రులు, పట్టణాలు మాత్రమే స్వీకరించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

జనరల్ గ్రూపులలోని రక్తం బ్యాంకులు:- 1. కేంద్ర రక్తం బ్యాంకు ఉస్మానియా ఆసుపత్రి హైదరాబాదు. 2. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హైదరాబాదు. 3. నిలోఫర్ ఆసుపత్రి హైదరాబాదు, 4. భాతీ వ్యాధులు టిబి ఆసుపత్రి ఎర్రగడ్డ, హైదరాబాదు 5. రేడియం సంస్థ కాన్సర్ ఆసుపత్రి, హైదరాబాదు, 6. గాంధి ఆసుపత్రి, సికింద్రాబాదు.

జిలాలలోనీ రక్తం బ్యాంకులు; 1. ఎగ్ జార్ ఆసుపత్రి, విశాఖపట్నం.- 2, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కాకినాడ, 3, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి గుంటూరు. 4. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కర్నూలు. 5 మహాత్మాగాంధి మెమోరియల్ ఆసుపత్రి వరంగల్లు. 6 జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి శ్రీకాకుళం, 7. జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి ఏలూరు, 8. జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, మచిలీపట్నం, 9 జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, అనంతపురం 10. జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి చిత్తూరు 11. జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి కడప, 12. జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, నెల్లూరు, 13. జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, రాజమండ్రి 14. జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి నిజామాబాదు. 15. ప్రభుత్వ డబ్ల్యు యఫ్. టి బి.సి.డి ఆసుపత్రి, నెల్లూరు, 16. నాగార్జునసాగర్ ఆసుపత్రి, విజయపురి (ఉత్తర)

రక్తదానం యివ్వదలచిన వ్యక్తులు పై సంస్థలకు వెళ్లాలనీ ఆసుపత్రి అధికారులు పిలిచినప్పుడు వచ్చి రక్తదానం ఇవ్వదలచిన వారు, వయసు, అడ్రసు తెలుపుతూ తమ పేర్లను పై ఆసుపత్రులలో నమోదు చేయించుకోవాలి.

రక్షణ నిధికి బంగారం సింహాసనం విరాళం

భువనేశ్వర్, ఫిబ్రవరి 11 (యు ఎన్. ఐ)

జాతీయ రక్షణ నిధికి నయాగఢ్ రాజా కృష్ణచంద్ర సింగ్ తమ బంగారపు సింహాసనాన్ని విరాళంగా సమర్పించారు.

నయాగఢ్ రాజా తరపున దప్పల రాజా పూర్ణచంద్ర భంజాదేవ్ ఈ బంగారపు సింహాసనాన్ని గవర్నర్‌కు సమర్పించారు,

నిజాం షుగర్ ఫ్యాక్టరీ "బి" షిఫ్టుకు షీల్డ్ బహూకరణ

షక్కర్ నగర్-బోధన్, ఫిబ్రవరి 11
(ఎ. ఎన్. ఎస్)

నిజామ్ షుగర్ ఫాక్టరీలోని "బి" షిఫ్టుకు చెరకుసిజన్‌లో "ఉత్తమ కార్యశీలియైన షిఫ్ట్"గా పని చేసినందుకు ఒక రోలింగు షీల్డును బహూకరించారు. పశ్చాద్రాజ్యసమితి మధ్య ప్రాచ్య సాంఘిక వ్యవహారాల జిజనల్ డైరెక్టర్ శ్రీ జహీర్ అహ్మద్ ఈ షీల్డును బహూకరించారు.

సిజన్‌లో శ్రీ జె.పి. గౌతమ్ అధ్వర్యాన ఈ "బి" షిఫ్టులో 1, 33, 301 టన్నుల చెరుకునుండి రసంతీశారు.

శ్రీ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ తాము అక్కడ కలెక్టరుగా పని చేసిన కాలంలోని నిజామాబాద్‌కు ఇప్పుడూ చాలా భేదం ఉన్నదని అన్నారు. ప్రతి చోటా ఇప్పుడు ప్రజాసౌకర్యాల అభివృద్ధి నవరణలూ కనిపిస్తున్నాయని వారన్నారు. నిజాం పంచదార ఫ్యాక్టరీలో కార్మికులూ యజమానులూ మధ్య సామరస్యాన్ని చూచి తమకు సంతోషం కలిగిందన్నారు. దేశ సర్వతోముఖాభివృద్ధి కొరకు చాల అవసరం కాబట్టి కార్మికులు ఎక్కువ ఉత్పత్తులను సాగించాలని వారు కోరారు.

మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. విఠల్ రావు కాలంలో ఫ్యాక్టరీ చాల అభివృద్ధి చెంది అధికోత్పత్తులను సాగించుతున్నందుకు వారు అభినందనలు తెలిపారు.

ఈ సమావేశానికి శ్రీ విఠల్ రావు అధ్యక్షత వహించారు చీఫ్ మెకానికల్ ఇంజనీరు శ్రీ ఎం.పి ఖాన్ శ్రీ జహీర్ అహ్మద్‌కు స్వాగతం తెలిపారు.

గుంటూరులో వివాహ మహోత్సవం

గుంటూరు ఫిబ్రవరి 11
(ఎ.యస్.యస్.)

శ్రీ గొల్లపూడి రామమూర్తి సర్వోత్తమ పుత్రిక కుమారి సుబ్బలక్ష్మి శ్రీ యాపాల రామకృష్ణయ్య కుమారుడు శ్రీ శ్రీరామమూర్తితో ఈ నెల 12వ తేదీన వివాహ మహోత్సవం వైభవంగా పేటలో జరిగింది.

సూలుధరల హెచ్చింపు పట్ల ప్రగడ కోటయ్య నిరసన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ ఫిబ్రవరి 11

చేనేతపని వారు ఉపయోగిస్తున్న నూలు గరిష్ట ధరల హెచ్చింపు పట్ల నిరసన తెలుపుతు ఆంధ్ర ప్రదేశ్ చేనేత పని వారల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య ఈ నెల 9వ తేదీన ఒక పత్రిక ప్రకటన చేశారు.

ఇప్పటికే అధికంగా పెరిగిన నూలు ధరల వల్ల చేనేత పనివారు బాధపడుతుండగా ఇండియన్ కాటన్ మిల్స్ ఫెడరేషన్ వారు, ఈవారంలో 20. 40 బర్ల నూలుధరను వరుసగా 10 17 శాతం వంతున పెంచారని దీనివల్ల చేనేత పని వారి పరిస్థితి మరింత అధ్వానం కాగలదని ఆయన అన్నారు.

మిల్లు వస్త్రాల పోటివల్ల, ఊధరలకు సమానంగా చేతవస్త్రాలధరను పెంచడానికి కూడాఅవకాశం లేదని దీనివల్ల వారిచేతనాలు క్రమంగా పడిపోగలవని అన్నారు.

అదిగాక చేనేత వస్త్రాలకుమార్కెటులో గిరాకీ పడిపోయి. రాష్ట్రంలోని చేనేత సహకార సొసైటీలలో 2నుండి 3కోట్ల రూపాయల విలువగల చేనేత వస్త్రాల నిల్వలు మిగిలిపోయాయిని, వీటన్నిటి ఫలితంగా వారి కనీసవేతనాలు పడిపోవడమే గాక నిరుద్యోగ సమస్యకూడా తీవ్రం గాగలదని ఆయన అన్నారు.

గుంటూరు హిందూ కాలేజిలో సంగీత అభినయ పోటీలు

గుంటూరు ఫిబ్రవరి 11
(ఎ. యస్. యస్.)

గుంటూరు హిందూ కళాశాల నాటక సంఘంవారి ఆధ్వర్యాన ఏకపాత్రాభినయం విచిత్ర వేషధారణ లలిత సంగీతం బృందగానంలలో అంతర్ కళాశాలల పోటీ గత రెండు రోజులుగా జరిగినవి.

లలిత సంగీతంలో హిందూ కాలేజీకి, బృందగానంలో వైశ్య కళాశాలకు షీల్డు లభించింది.

ఉత్తమ గాయనీ గాయకులకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కప్పు పెయింట్ బోనెఫ్ కాన్వెంట్ విద్యార్థినికిలభించిందిగుంటూరు హిందూ కాలేజి సర్పంరావుపేట తెనాలికాలేజీలకు కన్సొలేషన్ బహుమతులు యిచ్చారు. శ్రీయుతులు వై. యం. శర్మ పి. శివగిరిరావు, యం, శ్రీ నివాసాచార్యులు వి. రామచంద్రరావు ఇజాక్ జాన్, కుమారి హెలెన్‌లు జడ్జీలుగా వ్యవహరించారు.

హిందూ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి సుబ్బారావు గెలుపొందిన వారికి బహుమతులను పంచిపెట్టారు.

అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వి రామచంద్రరావు వందన సమర్పణంగావించారు.

రక్షణనిధికి రాష్ట్రంలో ఇతోధిక విరాళాలు

హైదరాబాదు. ఫిబ్రవరి 11

ఖమ్మంజిల్లా మరిపెడ పంచాయితీ అర్వయడులకు బంగారం నగదురూపంలో దిగువ విరాళాలు అందాయి:

శ్రీ అబ్బూరి రామారావు రు. 116 శ్రీమతి అబ్బూరి సూర్యకాంతం. 10 గ్రాములు ఉన్న జడగంటలు, శ్రీమతి దామ లక్ష్మీకాంతం, 4 నవంసులు, శ్రీమతి దామ హనుమానమ్మ ఒక తులం బంగారు పతకం. శ్రీ సిరుకొండ వెంకయ్య రు. 141 శ్రీ ఎరుమాల శేషిరెడ్డి రు. 116 శ్రీ వేచా నరసయ్య రు. 116. శ్రీ లక్కిరెడ్డి వెంకటరెడ్డి 110, శ్రీ దామె కృష్ణయ్య రు. 116 శ్రీ నాగవ మభ్యారావు రు 116. శ్రీ సి. హెచ్. హనుమయ్య రు. 152, శ్రీ కోనా విశ్వనాథం రు 112, శ్రీమతి ఏటూరి అనసూయమ్మ రు. 100, శ్రీ కందికట్ల వెంకయ్య రు. 116 శ్రీ పుల్లకొండం పురుషోత్తం రు. 116, శ్రీ తుమ్మలూరి నారాయణ, వేముల గురవయ్య రు. 116, శ్రీ శీలం పిచ్చిరెడ్డి రు 116 శ్రీ కోనా సీతారామయ్య రు 100 యీసమితి జాతీయరక్షణనిధికై మొత్తం రు. 5000 లను సేకరించింది.

ఫిబ్రవరి 7వ తేదీన గవర్నరుకు దిగువవిరాళాలు అందాయి:

శ్రీ ఆర్. వెన్నబాసప్ప. హైదరాబాదు, నికింద్రాబాదు మోటారు పని వారల సంఘం, ఆర్గనైజింగ్ కార్యదర్శి-(సంఘం విరాళాలు)- రూ 410 సింహాచలం, ఇతర దేవాలయాల వారసత్వం ట్రస్టీ. శ్రీ పి. వి. జి. రాజు ఆదేశాలను అనుసరించి జాతీయ రక్షణ బంగారం బాండ్లలో దిగువ దేవాలయాలు బంగారం మదుపు పెట్టాయి: (శ్రీరామస్వామిదేవాలయం-రామతీర్థం 1326 గ్రాములు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం, భీమునిపట్నం 471 గ్రాములు, కూర్మనాథదేవాలయం, కూర్మం 3466 గ్రాములు విశాఖపట్నం జిల్లా అక్కవరపు కోట పంచాయితీ సమితి ఇవ వరకు రూ 41,980 లు. 171 గ్రాముల బంగారం 20 పెంట్ల భూమి సేకరించింది శ్రీ బధిరెడ్డి అప్పల నాయుడు -(కలగడగ్రామం)-పై 20 పెంట్ల భూమిని విరాళంగా ఇచ్చారు.

తూర్పు గోదావరి జిల్లాలో భూరి విరాళాలు

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జనవరి 28, 31 వ తేదీల మధ్య తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించిన సందర్భంలో జిల్లాలోని అన్ని ప్రధాన తాలూకా కేంద్ర కార్యస్థానాలలోమా అనేక సభలలో ప్రసంగించారు ఈపర్యటన సందర్భంలో జాతీయ రక్షణనిధికై సేకరించిన రు 27 లక్షలకు మించిన మొత్తం ఆయనకుసమర్పించారు, దీనితో కలుపుకొని ఈ జిల్లాలో రక్షణ నిధికి మొత్తం రూ. 35 లక్షలు వసూలైంది. కాగా అధిక విరాళం మొత్తం దృష్ట్యా రాష్ట్రంలో యీ జిల్లాదే ప్రథమ స్థానం.

ముఖ్యమంత్రి రాజమండ్రి, కొత్తపేట, రాజోలు. అమలాపురం, రామచంద్రాపురం. కాకినాడ, సామర్లకోట తునిలలో బ్రహ్మాండమైన బహిరంగ సభలలో ప్రసంగించారు. రామచంద్రాపురం తాలూకా కపిలేశ్వరపురంలో పంచాయతీ నిర్మించిన ప్రసూతి గృహానికి ప్రారంభోత్సవం చేశారు. గొల్లపోలు పంచాయతీ సమితిలోని రాచపల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తెరిచారు. పెద్దాపురంలో మునిసిపల్ వాటర్ వర్క్సుకు ప్రారంభోత్సవం చేశారు.

ముఖ్యమంత్రి పిఠాపురంలో బహిరంగ రంగ స్థలానికి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య మంత్రి పర్యటించిన ప్రతిచోటా ప్రజలు ఆయనకు ఘన స్వాగతమిచ్చారు. ఆయన ప్రసంగాలను సావధానంగా విన్నారు. జనవరి 30 వ తేదీన పిఠాపురంలో జరిగిన సభలో మృతవీరుల జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు.

జాతీయరక్షణనిధికై డెల్టాప్రాంతంలో రు. 9 లక్షలకుపైగా లభించగా, రామచంద్రాపురం తాలూకాలో సుమారు 7 లక్షలు వసూలయ్యాయి. కాకినాడ మునిసిపాలిటి రూ 4. 5 లక్షలు సమర్పించింది. అధిక మొత్తం విరాళమిచ్చిన మునిసిపాలిటీ ఇదే, రాజమండ్రి మునిసిపాలిటీ రూ 3 5 లక్షలు ఇవ్వగా కడప, రాజోలు, నాగారం, కొత్తపేట, పంచాయతీ సమితులు తలా లక్షరూపాయల వంతున విరాళాలిచ్చారు.

రణ నిధికి ఉదారంగా విరాళాలిచ్చి, తమజిల్లాకు కీర్తి తెచ్చుకున్నందుకు తూర్పు గోదావరి జిల్లా ప్రజలను పౌర రక్షణ కమిటీలను శ్రీ సంజీవరెడ్డి అభినందించారు ప్రస్తుతపరిస్థితి దృష్ట్యా దాన్ని గూర్చి ఆయన వివరించారు. అనుకూల పరిస్థితులలో దేశస్వాతంత్ర్యపరిరక్షణకై పోరాడే జవానుల కుటుంబాల సహాయార్థం రక్షణనిధి మొత్తాలు ప్రోత్సాహం ఉద్దేశింపబడినాయని ఆయన అన్నారు. రక్షణకృషి నిమిత్తం కనీసం ఒక రవాణా విమానాన్నయినా తమ పేర కొనడానికి వీలుగా తూర్పుగోదావరి జిల్లా ప్రజలు ఇతోధికంగా విరాళివ్వగలరని ముఖ్యమంత్రి ఆశాభావం ప్రకటించారు

కడప జిల్లాలో

ప్రణాళిక, పంచాయతీరాజ్యశాఖల మంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి, జనవరి 19నుండి 25వ తేదీవరకు కడప, కర్నూలు జిల్లాలలో విస్తృతంగా పర్యటించారు. జనవరి 19వ తేదీన కడపలో రూ.1,19,348-78న.పై.ల రొక్కాన్ని ఆయనకు సమర్పించారు. జిల్లా పరిషత్తు ఉద్యోగులు. ప్రావిడెంటు ఫండుకు అను అయిన మొత్తాలు రూ. 60,000ల మేరకు రక్షణ బాండ్లకు మదుపు పెట్టారు.

కడప రక్షణకమిటీ రూ. 12 669 50 న పై. సేకరించింది సమితుల అధ్యక్షులు తదితరులు దాదాపు రూ 20,555రిం మొత్తం సమర్పించారు. కడప భారత్ సేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ ఆర్. నారాయణరెడ్డి సమాజం సేకరించిన మొత్తాల తొలికానుకగా రు 5,116 ల సమర్పించారు. ప్రణాళిక మంత్రి కడపజిల్లాలో పర్యటించిన సందర్భంలో సుమారు రూ. 2 18,555 ల రొక్కం దాదాపు రు. 4,000 లు ఖరీదు చేసే వజ్రం ఇతర బంగారు ఆభరణాలు విరాళంగా లభించాయి.

కర్నూలు జిల్లాలో

జనవరి 19వ తేదీతో ముగిసిన వారంలో ఈ జిల్లాలో 1578.57 గ్రాముల బంగారం రూ. 8,11,158.75 న పైల రొక్కం సేకరించబడింది. కర్నూలు, నంద్యాల, ఆదోని డివిజన్లలో రూ 8 02 461.54 న. పైల రొక్కం. 252.7 గ్రాముల బంగారం, 2 ఉంగరాలు సమర్పించారు. కర్నూలుజిల్లా పర్యటన సందర్భంలో కలెక్టరు జిల్లా రక్షణ కమిటి అధ్యక్షుడు రూ. 1 54.058.69 ల రొక్కం, ఒక ఉంగరం సమర్పించారు. వీటితో కలుపుకొని రొక్కం విరాళాలు రూ. 15 73 168,98 లకూ, బంగారపు విరాళాలు 1830 64 గ్రాములకూ పెరిగాయి రూ. 15,73 168.98 ల రొక్కంలో నుంచి రూ. 7.57,015.28 ల మొత్తాన్ని ఈపర్యటన సందర్భంలో మంత్రికి సమర్పించడం జరిగింది.

స్పోర్ట్స్ కౌన్సిల్ రాఫిల్ డ్రా తేదీ పొడిగింపు

హైదరాబాద్ ఫిబ్రవరి 11

విక్రయించ బడిన రాఫిల్ టికెట్ల కౌంటర్ ఫాయిల్స్ సకాలంలో-(1968 జనవరి 15 వ తేదీవరకు) చేరనందున, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ రాఫిల్ టికెట్లడ్రా తేదీని వచ్చేనెల 31 వ తేదీకి పొడిగించారు పతేమైదానంలో ఆరోజు మధ్యాహ్నంయీ డ్రా జరుగుతుంది.

పశ్చిమ జర్మనీలో టెలివిజన్ ప్రసార సౌకర్యాలు

ఫ్రాంక్‌ఫర్ట్ ఫిబ్రవరి11(యు పి యస్)

ఇటీవల పశ్చిమ జర్మనీలోని హెస్సెస్ రాష్ట్రంలో రంగుల టెలివిజన్ ప్రసార ప్రయోగాలు నిరవిగాంగాయి ఫలితాల జయప్రదంగానే ఉన్నాయి.

ప్రస్తుతం నలుపు తెలుపు టెలివిజన్ ప్రసారం అమలులో ఉంది పంతొమ్మిదివందల అరవై ఆరు నాటికి రంగు టెలివిజన్ ప్రసారం చేయడానికి సాధ్యపడుతుందని. అంటున్నారు.

ఇంతకాలమూ భిన్న మైరనంగు టెలివిజన్ ప్రసార పద్ధతుల్లో ఏపద్ధతి అవలంబించడానికి యోగ్యంగా ఉంటుందో అన్ని విషయాలపై పరిశీలనలు జరిపారు. అదిగాక ప్రస్తుం అమలులో ఉన్న నలుపు తెలుపు టెలివిజన్ సెట్టు సులభంగాను, నిర్దుష్టంగాను రంగుల బొమ్మల్ని గ్రహించి పునరుత్పత్తి చేయ్యాలి ఈ విషయంకూడ దృష్టిలో ఉంచుకొని పరిశోధనలు కొనసాగించారు. ఈ విషయం ప్రసార కేంద్రాలు పట్టించుకోక పోతే నలుపు తెలుపు టెలివిజన్ సెట్లు ఉన్న ప్రేక్షకులకు ఇబ్బంది కలుగుతుంది.

టెలివిజన్ ప్రసార పద్ధతులు అనేక కాలున్నాయి. భిన్న పద్ధతుల్లో టెలివిజన్ గొట్టం మీద భిన్న ప్రమాణాల్లో రేఖలు పడతాయి. ఈ ప్రమాణాలు దేశదేశానికి మారుతాయి. ఇది అసలు సాంకేతిక సమస్య దీనికి పరిష్కారమార్గంగా పెక్కు యూరపు దేశాలు ప్రారంభం నుండి ఒకే విధమైన రంగు టెలివిజన్ పద్ధతినిని ఉపయోగించడానికి ఒక నిర్ణయానికి వచ్చేరు. ఈఆశయాన్ని సాధించడానికి గాను రంగు టెలివిజన్ యూరోప సంఘం ఒకటి పశ్చిమ జర్మనీలో రూపొందించారు. ఈ స్టాయి సంఘంలో రేడియో. టెలివిజన్, కేంద్ర శాలా శాఖ, పారిశ్రామిక సంస్థలు మొదలుగు వాటికి ప్రాతినిధ్యం ఉంది. జపాను, అమెరికా దేశాలలో రంగు టెలివిజన్ పద్ధతులను విచారించి సలహా భోగట్టాలను సేకరించడానికి ఇద్దరు సభ్యులు నియమితులైనారు.

పంతొమ్మిదివందల అరవై ఆరువరకు రంగు టెలివిజన్ అమలులోనికి తీసుకురావడానికి సాంకేతికమైన సమస్యలే గాక ఆర్థికసంబంధమైనవికూడ అడ్డుపడ్డాయి. వచ్చే మూడేళ్ళ కాలంలో పథకాలకు నలుపు తెలుపు టెలివిజన్ సెట్లు అమ్ముడుపోతాయని పశ్చిమ జర్మనీ టెలివిజన్ పారిశ్రామిక వ్యవస్థ అంచనావేసింది. అప్పుడు మొత్తం దేశంలో ఉన్న టెలివిజన్ సెట్ల సంఖ్య నూట ఇరవై లక్షలకు పెరుగుతుందని ఆశిస్తున్నారు. తరువాత అమ్మకంలో మార్పులు తీసుకువచ్చి కొనుగోలుదార్లకు ప్రత్యేక సౌకర్యాలు ఎరచూపి సే టెలివిజన్ సెట్లు తేలికగా అమ్ముడుపోతాయనికూడ అభిప్రాయపడుతున్నారు. అప్పటికిగాని రంగు టెలివిజన్ కార్యక్రమాలు ప్రసారంచేయడం సాధ్యంకాదని అంటున్నారు. రంగుల టెలివిజన్ ప్రసారంలో అత్యధిక పాత్ర పునరుద్ధరణ వి హెచ్ ఎఫ్ గల రేడియో తరంగాల సహాయంతో ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రయోగాలు ప్రోత్సాహకరంగా ఉండడం వల్ల పశ్చిమ జర్మనీలో రూపొందించిన సాంకేతికరంగా పంతొమ్మిదివందల అరవై మూడు-అరవై నాలుగు నాటికి సాధ్యమైనంతవరకు నిర్వర్తించడానికి ప్రయత్నిస్తామని అంటున్నారు.

వాకాడు గ్రామంలో మహాత్మాగాంధీ శిలా విగ్రహావిష్కరణ

గూడూరు, ఫిబ్రవరి 11
(ఆంధ్రభూమి ప్రతినిధి)

కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి ఈ నెల 15 వ తేదీ ఉదయం ఇక్కడకు 21 మైళ్ళ దూరంలో స్వర్ణముఖ నదిఒడున గల వాకాడు గ్రామాన్ని సందర్శించారు.

ఆయన వెంట ఆంధ్ర రాష్ట్ర ఆదిమ జాతి సేవాసంఘ అధ్యక్షుడు శ్రీ వి. రాఘవయ్య కూడా ఉన్నారు.

గవర్నర్ శ్రీ వి. వి. గిరికి హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘ వ్యవస్థాపకుడు కార్యదర్శి శ్రీ యస్. బాలకృష్ణారెడ్డి స్వాగతమిచ్చారు. హాస్టల్ విద్యార్థులు గౌరవందనం సమర్పించారు,

అనంతరం ఆయన హాస్టల్ భవనాలను సందర్శించారు, దీనిలో 1760 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలు ఉన్నాయి. వారిలో 1350 బాలురు, 300 బాలికలు, హరిజన వెనుకబడిన కులాలకుచెందిన మరో పందమంది ఆవాధశాలురకు రూ దూ ఈ హాస్టల్ లో ఉచితభోజన, వసతి సౌకర్యాలను సమకూర్చుటచేసారు, తరువాత ఆయన హైస్కూల్ భవనాలను ఉపాధ్యాయుల జేనిక్ ట్రైనింగ్ స్కూల్‌ను సందర్శించారు. ఆయనకు శ్రీయుతులు జి. జాన్. జనార్దన్ రెడ్డి స్వాగతం చెప్పారు.

సర్వోదయ ప్రార్థనల అనంతరం గవర్నర్ శ్రీ వి. వి. గిరి, హాస్టల్ భవనాలముందువెలకొల్పిన "మహాత్మాగాంధీ" విగ్రహానికి ఆవిష్కరణచేసారు ఇటువంటి ప్రయోజనకరమైన సంస్థను సందర్శించడం తమకెంతో హర్షాన్ని కల్గించిందని. మొదట తమకు ఆహ్వానం పంపినప్పుడు, ఇక్కడ ఏవోనిన్న పాకలు ఉంటాయని తాము భావించామని కాని ఇక్కడకువచ్చిన శ్రీ యస్ బాలకృష్ణారెడ్డి త్యాగఫలితంగా నెలకొల్పిన బ్రహ్మాండమైన ఈ సంస్థ భవనాలను చూసినపిమ్మట, తమ హృదయం సంతోషంతో నిండిపోయిందని అన్నారు. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ సేవాక, యావదాచారత దేశానికి ఆదర్శవంతమైనదని, అన్నికులాలకు, ముఖ్యంగా షెడ్యూల్డు హరిజనకులాలకు చెందిన 2 చేల మంది బాలబాలికలకు ఈ సంస్థలో వసతి సౌకర్యాలను కల్గించి; కర్మిక శిక్షణ, నైతిక పర్యవలగల పౌరులుగా వారిని తీర్చిదిద్దడానికి ఈ సంస్థ కృషిచేయడం ఎంతో ముదావహమయిన సంఘటన అని ఆయన ప్రసంశించారు.

వాకాడు యానాది కాలనీ పేద విద్యార్థులు రక్షణనిధికై సేకరించిన రు 2 ల విరాళాన్ని శ్రీ వి. వి. గిరికి సమర్పించారు.

జాతీయగీతాలాపనంతో ఈ ఉత్సవం ముగిసింది.

నిజాంపేట రేంజిలో తుపాకీ కాల్పుల అభ్యాసం

హైదరాబాదు, ఫిబ్రవరి 11

భారత సైనికుల రెజిమెంటు, హైదరాబాదు. జిల్లా. మేడ్చెల్ తాలుకాలోని షామీర్ పేట రేంజిలో 1968 ఫిబ్రవరి 2వ తేదీ ఉ. 8 గం. ల నుంచి

వైద్యకళాశాలలలో సీట్లు హెచ్చింపునకై కేంద్ర సహాయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి. 11. (యు, ఎన్. ఐ.)

ప్రస్తుతం ఉన్న వైద్య కళాశాలలలో వచ్చేయేడు మరికి వేలమంది విద్యార్థులకు ప్రవేశం కల్పించేందుకై రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక సహకారపథకాన్ని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ మంజూరు చేసింది.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో డాక్టర్ల కొరత తీర్చడానికై వైద్య విద్యను విస్తృతపరచే కార్యక్రమంలో ఇది ఒక భాగం.

ప్రస్తుత ప్రవేశ సంఖ్యను మించి చేర్చుటకై ప్రతివిద్యార్థికయ్యే ఖర్చుల క్రింద తొలిసారి రు, 15 వేలు, ప్రతి సంవత్సరం రు 2 వేలు కేంద్రం అందజేస్తుంది ఈ పథకం క్రింద కేంద్రం అందజేసే సొమ్ము రాష్ట్ర ప్రణాళిక గరిష్ట పరిమితి కంటె అధికంగా ఉంటుంది.

దేశంలో ప్రస్తుతం 71 వైద్య కళాశాలలు ఉన్నాయి మొత్తం 7 వేల మంది విద్యార్థులు ఈ కళాశాలలలో శిక్షణ పొందుతున్నారు. కేంద్రం అందజేసే సహకారంతో 1963-64 విద్యా సంవత్సరంలో అదనంగా మూడు వేల మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించవచ్చని భావిస్తున్నారు.

జనవరిలో స్టెర్లింగ్ ప్రాంత నిలువలు

లండన్, ఫిబ్రవరి 11

స్టెర్లింగ్ ప్రాంత బంగారు మూలధనానికి లాయర్ అయిన కరెన్సీ నిలువ పౌ. 1,12,30,00,000 . లకు పెరిగినది. అదనంగా చేరిన నిలవల విలువ పౌ. 2,10 00,000లు బ్రస్సెల్సు మంతనాల కారణంగా వర్ధిల్లిన అనిశ్చిత స్థితి దృష్ట్యా ఇది సంతృప్తి కలిగించే పరిణామం.

నిజామాబాద్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన

హైదరాబాద్, ఫిబ్రవరి 11

నిజామాబాద్ పురపాలక సంఘం అధ్యక్షుడు ఉపాధ్యక్షుడికి వ్యతిరేకంగ 17 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని నిజామాబాద్ కలెక్టర్‌కు సమర్పించినట్టు తెలుస్తున్నది.

బొంబాయిన మీపంలో అద్దంకి వస్తువుల

లండన్ ఫిబ్రవరి 11

బొంబాయికి చేరువలో నవ్ స్కాట్ అండ్ కంపెనీ అనే బ్రిటిష్ సంస్థ నిర్మించిన కొత్త కర్మాగారంలో ఉత్పత్తి త్వరలో ప్రారంభమవుతుంది టాప్ డైకార్పొరేషన్ లిమిటెడ్ శాలూకు సంస్థలలో నవ్‌స్కాట్ అండ్ కంపెనీ ఒకటి బొంబాయిలోని పోర్ట్స్-పోర్ట్స్ టాంక్‌బల్ కంపెనీ సహకారంతో నిర్మించారు ఈ కొత్త ఫ్యాక్టరీని.

కొత్తగా ఏర్పడే వారియన్ లిమిటెడ్ నిర్వహణలో కాళారూపాల్ధకం రసాయనలూ తయారవుతుని, ఈ కర్మాగారముతో అసార్థంలో తయారయ్యే సరకులకు అమ్మకం వెంటెంట్లుగా అమస్ట్రాంగ్ స్టీల్ లిమిటెడ్ నియమితులైనారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో స్టాల్స్‌అలంకరణకుగాను ప్రథమ బహుమతి పొందిన జె.బి. మంఘారాం కంపెనీ తరఫున శ్రీ పరశురామ్ మంఘారాంకు గవర్నర్ శ్రీ నగేశ్ ట్రాఫీని అందజేస్తున్న దృశ్యం.

గుంటూరు జోసెఫ్ కాన్వెంట్ స్కూలులో నృత్య ప్రదర్శనలు

రక్షణనిధికి పాఠశాల తరపున 2 వేల రూపాయిల సమర్పణ

గుంటూరు ఫిబ్రవరి 11 (ఎ. యన్. యస్)

రక్షణనిధి సహాయార్థం గుంటూరు సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ బాలికోన్నత పాఠశాలవారు వినోద కార్యక్రమాలను ఏర్పాటుచేశారు.

ఈ సందర్భంలో ఈ ఉత్సవకార్యక్రమాలకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రక్షణ ప్రయత్నాలు ధనసంకల్పాలు ఎంతో ముఖ్యమైనవని, దీని పట్ల అత్యంత భక్తిశ్రద్ధలు, ఉత్సాహాలను పాఠశాల అధికారులు, విద్యార్థినులు చూపడం ఎంతో హర్షాన్ని కలిగించిందని ఆయన ప్రశంసించారు.

రక్షణనిధి సేకరణలో ఎవరికీ తీసిపోని విధంగా కృషి సలిపినందుకు జిల్లాలోని యితర విద్యా సంస్థలనుకూడా ఆయన అభినందించారు.

కాన్వెంట్ అధికారులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం ద్వారా వచ్చిన 2 వేల రూపాయలను రక్షణ నిధికి సమర్పించారు.

ఇంతకు పూర్వం 2 వేల రూపాయలను కూడా వీరు రక్షణనిధికి విరాళంగా యిచ్చారు.

వివిధ నృత్యాలతోపాటు ఈ కార్యక్రమంలో, జానపదనృత్యం. వాగ్గానృత్యాలనుకూడా కాన్వెంట్ విద్యార్థినులు ప్రదర్శించారు.

సిస్టర్ ఆగ్నెషియస్ వందన సమర్పణంతో ఈ కార్యక్రమం ముగిసింది

ఇండో నీషియా నెదర్లాండ్స్ మధ్య త్వరలో దౌత్యసంబంధాలు

జకార్తా, ఫిబ్రవరి 11 (రాయిటర్)

ఇండోనీషియా, నెదర్లాండ్స్ మధ్య సంబంధాలు మెరుగుగా వున్నాయని, అతి త్వరలోనే దౌత్య సంబంధాలు కొనసాగ గలవని ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుభాందార్నో నేడిక్కడ అన్నారు.

అక్రాయ్ ఎగవేత నిరోధంవల్ల కార్పొరేషన్‌కు 140 వేల ఆదాయం

హైదరాబాదు ఫిబ్రవరి 11

గతనెలలో అక్రాయిపన్ను ఎగవేతలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు గైకొన్న ఫలితంగా హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఆదాయం బాగా పెరిగింది.

గత ఆరునెలలలో అక్రాయిద్వారా కార్పొరేషన్‌కు వచ్చిన ఆదాయాన్ని గతసంవత్సరం అదేకాలంలో వసూలైన మొత్తాన్ని పోల్చిచూస్తే. ఒకలక్ష 40 వేల రూపాయలత్తగా పెరిగింది

అక్రాయి సూపరింటెండెంట్ (శ్రీ పి. నాగభూషణంమాట్లాడుతూ రాదాపు ఏడునెలల క్రితం తాను పదవీ స్వీకారం చేసినప్పటి నుండీ. అక్రాయిపనిని కట్టుదిట్టం చేయటం జరిగిందనీ అక్రాయి పనిచేసే పద్ధతిలో గల ఎలులోపాలను తొలగించటం జరిగిందనీ ఆయన అన్నారు. వాలపాడు. పంచదార పై అక్రాయి డ్యూటీ ఎగవేసినందుకు చక్కనిడీ యిసుము పేకరించబడిందనీ ఈ విషయత్తులో అల్పాగవేత చేసే ప్రయత్నం జరుగకుండా వుండేందుకై చర్య గైకొంటున్నారు.

సుభాస్‌గ్రామ వయోజన సంఘకార్యవర్గ ఎన్నికలు

సుభాస్‌గ్రామం, ఫిబ్రవరి 11

హైదరాబాదుజిలా సుభాస్‌గ్రామంలోని వెంకటేశ్వర వయోజనసంఘ సర్వసభ్య సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

పురపాలక సంఘఉపాధ్యక్షులు శ్రీ వేమూరి బాలరాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు

శ్రీ టి. యస్. పోచయ్య (అధ్యక్షులు) శ్రీ యం. డి. రామయ్య (ఉపాధ్యక్షులు), శ్రీ వె. యస్. స్వామి (కార్యదర్శి) శ్రీ బి. నర్సింహ్మ (సహాయ కార్యదర్శి) శ్రీ ఇ. యం స్వామి (కోశాధికారి).

భారత కమ్యూనిస్ట్ పార్టీ చరిత్ర

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11

భారత కమ్యూనిస్ట్ చరిత్రను తయారు చేయడానికై జాతీయ సమితి కమిటీని నియమించింది.

ఆరు నెలలలోగా పనిపూర్తి చేయాలని ఈ కమిటీని సమితి కోరింది. ఈ కమిటీలో శ్రీ ఎస్ ఎ. డాంగే. శ్రీ ఇయం. యస్. నంబూద్రిపాద్ ప్రభృతులు ఉన్నారు.

బ్రిటన్ నుండి రైల్వే వంతెన నిర్మాణ పరికరాల సరఫరా

లండన్, ఫిబ్రవరి 11

భారత దేశంలో మూడు రైల్వే వంతెనల నిర్మాణానికి కావలసిన పౌ 1,00,000 లు చేసే సరంజామాను సప్లయ్ చేయవలసినదిగా లండన్‌లోని బ్రిటిష్ ఇన్సులేటెడ్ కాలెండర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీని భారత ప్రభుత్వం అడిగిందని వీటిలో ఒకటికి 165 అడుగుల వంతెన 210 అడుగుల వంతెనలుండును.

భారత ఎలెక్ట్రానిక్స్ సంస్థతో బ్రిటిష్ సంస్థ ఒప్పందం

లండన్, ఫిబ్రవరి 12

గిరాకీ తగ్గట్టు ఎలెక్ట్రానిక్స్ కమ్యునికేషన్స్ రిసీవర్లను భారతదేశానికి సప్లయి చేయడానికి (ఇంగ్లండ్) బ్రోక్నిల్ లోని రాకాక్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఒక ఒప్పందం చేసుకున్నది

బెంగుళూరులోని భారత ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్‌తో రాకాక్ ఆర్స్ 17 కమ్యునికేషన్ రిసీవర్లు భారతదేశంలోనే తయారవుతవి. ఈ ఒప్పందం సౌకర్యంతో భారత్ ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్ తరపున ఆసంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి.వి జి తగా సంతకం చేశారు. ఒప్పందంపై రిసీవర్లూ తత్సంబంధమైన ఇతర పరికరాలన్నీ భారతదేశంలోనే తయారవుతవి. అంచలవారీగా ప్రారంభంలో పరికరాలన్నింటిని రాకాక్ సంస్థ సప్లయి చేస్తుంది. తరువాతపరికరాలలో ఎక్కువభాగాన్ని భారత ఎలెక్ట్రానిక్స్ తయారుచేస్తుంది. సాంకేతిక సహాయం అందజేస్తుంది. బ్రిటిష్ సంస్థ భారతీయ ఇంజనీర్లకు బ్రిటన్‌లో శిక్షణసౌకర్యాలను ఏర్పాటు చేస్తుంది.

మునిసిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

హైదరాబాద్ ఫిబ్రవరి 11

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం దారుషఫాలోని కార్పొరేషన్ హాలులో ఫిబ్రవరి 12. 13 తేదీలలో సాయంత్రం 3 గంటలకు జరుగుతుంది. 1963-64 బడ్జెట్ అంచనాలను పరిశీలిస్తున్నది.

"పశ్చిమ రాజ్యాల పరతుల" పట్ల కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ ఆందోళన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11 (పి.టి ఐ.)

భారత దేశానికి ఆయుధాలు సరఫరా చేయడానికి ముఖ్యంగా విమానదాడుల నుండి రక్షణావసరాల విషయంలో పశ్చిమ రాజ్యాలు విధించాయని చెప్పబడుతున్న పరతుల పట్ల కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ సమితి నేడు "తీవ్ర ఆందోళన" వ్యక్తం చేసింది.

ఈ విషయంలో భారత ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా తెలియ జేయాలని ఈ సమితి విజ్ఞప్తి చేసింది.

ఇక్కడ సమావేశమవుతున్న కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి తన తీర్మానంలో పై విధంగా పేర్కొన్నది.

పశ్చిమ రాజ్యాలు ఆ విధంగా పరతులు విధించినమాటవాస్తవమేఅయితే భారత తటస్థ విధానానికి అవి విరుద్ధమైనవని సమితి ఈ తీర్మానంలో పేర్కొన్నది.

దీనివల్ల ప్రజలలో నెలకొన్న ఆందోళనను అనుమానాలనూ ప్రభుత్వం తొలగించాలని కూడా జాతీయ సమితి ఈ తీర్మానంలో పేర్కొన్నది

ఈ విషయంలో స్పష్టీకరణలో పొంచేందుకు, పార్టీ వైఖరిని వివరించేందుకు శ్రీ డాంగే నాయకత్వాన ప్రధానివద్దకు ప్రతినిధివర్గాన్ని పంపాలని కూడా సమితి నిర్ణయించింది.

సింహళ ప్రభుత్వానికి అభినందనలు

అమెరికా తన సహకారాన్ని నిలుపుచేసిన తీర్మానంలో మానవ పరిశ్రమను జాతీయం చేయడం పై సింహళ ప్రభుత్వం గైకొన్న వైఖరికి అభినందనము తెలుపుతూ జాతీయ సమితి మరొకతీర్మానం ఆమోదించింది.

విమాన దాడులనుండి రక్షణ ఏర్పాట్లను విదేశ వైమానిక దళాలు సమకూరుస్తాయని చెప్పబడుతున్న పథకం పట్ల జాతీయ సమితి తన తీర్మానంలో అభ్యంతరం తెలిపింది.

ఈ పథకంవల్ల రక్షణ కార్యక్రమంలో విదేశాల సైనికులనూ, సాంకేతిక నిపుణులనూనియోగించడం జరుగుతుందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు

దీనివల్ల భారత భూభాగంలో విదేశ సైనికస్థావరాలు నెలకొనే ప్రమాదము కొన్ని రంగాల సైనిక ఒప్పందాలలో చిక్కుకొనే ప్రమాదాలు ఉన్నాయని సమితి ఈ తీర్మానంలో పేర్కొన్నది.

ఎట్టిషరతులు లేకుండానే ఆయుధాలను కొనుగోలు చేయాలని, వాటిని వాడుకొనే విషయంపూర్తిగా ఇండియా చేతుల్లోనే ఉండాలనీ ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

దొంగతనంగా సారాయి చేరవేత

నిజామాబాదు ఆల్కహాల్ ఫ్యాక్టరీ గుమాస్తా తొలగింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 11 (ఎ.యస్ యస్.)

నిజామాబాదు ఆల్కహాల్ ఫ్యాక్టరీ నుండి 124 గ్యాలన్ల ఆల్కహాల్‌ను ఫ్యాక్టరీ గుమాస్తా సయంతో బైటకు చేరవేస్తుండగా అధికారులు కనుగొన్నారు.

హైదరాబాదులోని ఒక పార్టీకి, ఈ ఫ్యాక్టరీ ఆల్కహాల్ ను కోటా వ్యాపార సరఫరా చేస్తున్నదని, నిర్ణీత కోటాకన్నా ఎక్కువగా ఉన్నదన్నా అనుమానంతో ఫ్యాక్టరీ గుమాస్తా ఈ విషయాన్ని పై అధికారులకు తెలియ చేసాడనీ, తిరిగి దీనిని నూకం వేయగా, అదనంగా 124 గ్యాలన్ల ఆల్కహాలు ఉన్నదని తెలుస్తున్నది.

వెంటనే ఈ విషయమై అధికారులు ప్రాథమిక విచారణజరిపి. ఆల్కహాలును జారిచేసే గుమాస్తాను పనిమండి పంపేందు చేసారు.

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 11

జాతీయ రక్షణనిధి సహాయార్థం ప్రెసిడెంట్ జట్టు ప్రధాన మంత్రి జట్టు మధ్య నాలుగు రోజులపాటు జరిగిన క్రికెట్ మ్యాచ్ నేడు డ్రాతో సమాప్తమైంది.

"భగవతి రాఫిల్"

ఎస్. బి. చారిటీస్ ఫండ్

దేవాస్ (మధ్యప్రదేశ్)

[నెం. 2572-2213/1-X/ 62-17.8 62

క్రింద మధ్యప్రదేశ్ ప్రభుత్వపు అనుమతిని పొందినది]

శ్రీ వల్‌హార్ స్మృతి మందిర్

(అసెంబ్లీహాలు) దేవాస్, మధ్యప్రదేశ్‌లో

ఇదివరలో ప్రకటించిన ప్రకారం 1963 జనవరి 26వ తేదీన ఇండోర్ కమిషనర్ (మధ్యప్రదేశ్) కమిషనరు శ్రీ ఎమ్. పి. శ్రీవత్సవ సమక్షంలో 108వ కలుపు బహిరంగంగా జరిగినది. సంస్థ ఉపాధ్యక్షుడయిన శ్రీ జి ఎస్. గాంధేయ బి. ఏ. ఎల్. ఎల్. బి. బారిస్టరు (పూర్వపు దేవాస్ రాష్ట్ర మాజీ ఆర్థిక. న్యాయశాఖామంత్రి) ఆరోజు సాయంత్రం జరిపిన అతిథులకు స్వాగతం చెబుతూ, ఈ రాఫిల్ యొక్క కార్యక్రమాలకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న మద్దతుకు, సహాయానికి కృతజ్ఞతలను తెలిపారు. పేటకుల హర్షధ్వానాలమధ్య ఇండోరు కమిషనరు "కలుపు" ప్రారంభోత్సవం చేశారు ఉత్సవానికి విచ్చేసినవారిలో మధ్యప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకరు దేవాస్ మ్యునిసిపాలిటీ అధ్యక్షుడు (శ్రీ ఏ ఎస్ పట్టాభి, శ్రీ బాబూలాల్ మాలవీయ ఎమ్.ఎల్.ఎ శ్రీ దీప్ సింగ్, శ్రీ ఇ. ఇ ఎస్, రిటైర్డ్ ఎస్. పి.). జిల్లా గెజెటెడ్ ఆఫీసర్లు ఉన్నారు మధ్యాహ్నం 2 గంటలకు ఆరంభమై సాయంత్రం 6 గంటలకు ముగిసింది. శ్రీ ఎస్ ఎమ్ కుతుంజాలి ఎమ్ ఏ. ఎల్. ఎల్. బి (రిటైర్డ్ జిల్లా. సెషన్స్ జడ్జి) శ్రీ ఆర్. ఎమ్. కాశీకర్, ఏ ఎల్. ఎల్. బి. మధ్యప్రదేశ్ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్లు. చార్టర్డ్ అకౌంటెంట్స్ సభ్యులుగా ఏర్పాటు చేయబడిన పేనల్ ఆఫ్ జడ్జస్ సమక్షంలో చదువుకున్నవారికు ఇచ్చిన టిక్కెట్లు, కౌంటర్ ఫోలియోలు మ్ముల్లో వేయబడినవి వీరుగాకుండా దేశం నలుమూలలనుంచి ముఖ్య డిస్ట్రిబ్యూటర్లు. డిస్ట్రిబ్యూటర్లు. కలెక్టర్లు కూడా హాజరయ్యారు. మ్ముల్లో ఉంచిన టికెట్ ముక్కలు పూర్తిగా కలిసిపోయే విధంగా కలుపబడినవి. ఈ కలుపు ఆడిటర్లు పోలీసుల పర్యవేక్షణక్రింద ఒక ప్రత్యేక మ్ములో జరిగినది పూర్తిగా వలుమార్లు డ్రమ్ము తిప్పబడి అందులో నుండి టికెట్ కౌంటర్ ఫోలియాలు తీయబడినవి ఈ ప్రత్యేక పద్ధతి ద్వారా డ్రమ్ములో ఉన్న టికెట్ ముక్కలన్నిటికీ చలనం కలిగించినది

108వ కలుపులో వచ్చిన బహుమతి విజేతలు :

మొదటి బహుమతి: రు 50,000 రూపాయలు పన్నెండు వేలు మాత్రమే) అంతలారాయ్ కేరాఫ్ రామ్‌రతన్, 116 రామ్‌నగర్, షాజహాన్‌పూర్ యు పి.) టికెట్ నెం ఎఫ్ ఎఫ్. 4130.

రెండవ బహుమతి : రు. 12 000 (రూపాయలు పన్నెండువేలు మాత్రమే) శ్రీ జయదయాళ్, తండ్రి తీర్థాసింగ్ బాత్, బ్రాంపూర్ మం, పి ఓ మాంగ్‌లూర్ షాహజాన్‌పూర్ జిల్లా [యు పి] టికెట్ నెం ఇ ఎమ్. 2944

మూడవ బహుమతి: రు. 5000 (రూపాయలు ఐదువేలు మాత్రమే) కుందన్ సింగ్, కేరాఫ్ పూరణ్‌సింగ్. డి. పి ఓ. ఆఫీసు, పశ్చిమ రేల్వే. రత్లాం [ఎమ్ పి] టికెట్ నెంబరు డి. కె: 2922.

ఇది వరకటి 107 వ కలుపులో బిలాసాలో, కేరాఫ్ మహమ్మద్ ఖాన్, సాగర్, పొఖారా, పి. ఓ. బెట్లియా, చంపారన్ జిల్లా, బీహార్ మొదటి బహుమతి రు. 50000 గెలుచుకొందినది. టికెట్ నెం. ఎస్. బి. 6537.

రెండవ బహుమతి : రు. 12000 మృత్యుంజయ సర్కార్, 5 నిట్ పూర్ రోడ్, కలకత్తా-3, గెలుచుకున్నారు. టికెట్ నెం. ఎ 3901.

1963 మే 19 వ తారీఖున మళ్ళీ "డ్రా" జరుగుతుంది.

ఆఖరు తేదీ 15-4-63

IS & PRE-PAID పుస్తకాలు:

గౌ॥ కార్యదర్శి ఎస్. బి. చారిటీ ఫండ్. దేవాస్ (మధ్యప్రదేశ్).

ధనలేమి కాదు, స్వాభావిక వ్యతిరేకతే సహకార ఉద్యమ ప్రగతికి అడ్డంకి-ఎస్.కె. డే

లక్నో ఫిబ్రవరి 11 (పి.టి.ఐ.)

సహకారోద్యమ ప్రగతిలో బయటి శత్రువుల కంటే అంతశ్శత్రువులే ప్రమాదకరమని కేంద్ర సమాజాభివృద్ధి, సహకారశాఖల మంత్రి శ్రీ ఎస్. కె. డే. నేడు ఇక్కడ అన్నారు.

సహకారోద్యమ ప్రగతిలో అంతరాయానికి తగినంత యంత్రాంగం లేకపోవడం కాని లేక ఆర్థిక కొరత కానీ కారణం కాదని సైద్ధాంతిక రాజకీయ సాంఘిక, స్వాభావిక వత్తిడే కారణమని ఆయన అన్నారు.

రాష్ట్ర సహకార మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సహకార విధానాలను అందరూ అంగీకరించి నప్పటికీ, క్రింది స్థాయిలో అస్పష్టత అయినదని ఆయన అన్నారు.

అధికార, అనధికార వర్గాలలోని స్వార్థపరుల వల్ల సహకార వ్యవసాయ కార్యక్రమం నిలిచి పోయినదని ఆయన అన్నారు.

సహకార విభావాన్ని బయటకు అమోదిస్తూ వాస్తవంగా దానికి విరుద్ధంగా నడిచేవి మాత్రమే సహకార వ్యవసాయాన్ని వ్యతిరేకించి వారి కలలే ప్రమాదమని ఆయన అన్నారు.

హైదరాబాద్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు

అధ్యక్షుడుగా డిప్యూటీ స్పీకరు శ్రీ వాసుదేవనాయక్ ఎన్నిక

హైదరాబాదు ఫిబ్రవరి 11 (ఎ.యస్.యస్)

నిన్న ఇక్కడ జరిగిన హైదరాబాదు వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో 1963-64 సంవత్సరానికు ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు శ్రీ వాసుదేవనాయక్ - అధ్యక్షులు. మీర్ హబీబుల్లా మాన్సేరీ- ఉపాధ్యక్షులు శ్రీ యం. వి. నరసిం- కార్యదర్శి యం. యాదగిరి- సంయుక్త కార్యదర్శి శ్రీ యం. ఎ. మజీద్- కోశాధికారి.

ప్రఖ్యాత సినీతారలచే

బ్రహ్మాండమైన వినోద ప్రదర్శనము

తారలు

దిలీప్‌కుమార్, రాజ్‌కపూర్, రాజేంద్రకుమార్, షమ్మీకపూర్, శశికపూర్, సాధన, శ్యామ, నిమ్మి

డ్యాన్సులు

రాగిణీ బృందం, కల్పన, రాణి. తబలా:- అల్లాబక్షి

సంగీతం: పాటలు

సి. రామచంద్ర వాద్య బృందం, మహేంద్రకపూర్, గీతాదత్, హేమంత్‌కుమార్,

వినోద కార్యక్రమం

మహమూద్, జానీవాకర్, అన్వరు, మారుతి, ముక్రి

జాతీయ రక్షణ నిధి సహాయార్థం

ఫిలిం స్టార్స్ ఫెస్టివల్

ఆదివారం

ఫిబ్రవరి 17. 1963

సాయంత్రం 7 గంటలకు

ఫతే మైదానంలో

టిక్కెట్టు : రూ. 100-0-0, 25-0-0, 10-0-0, 5-0-0, 3-0-0

ఫతే మైదానంలోని ఉత్సవ కార్యక్రమం ఆఫీసులో లభించును

టెలిఫోన్ నెం: 35995

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ : 4255
100 కిలోగా 9ముల తూకం
సోమవారం 11-2-1963

సన్న బియ్యం కొ॥	50-00	61-00
సన్న బియ్యం పా॥	60-00	75-00
దొడ్డు బియ్యం	47-00	49-00
వరంగల్ సూపర్ ఫైన్	80-00	81-00
అక్కులు కొ॥	47-00	50-00
19 నెం బి॥	50-00	54-00
24 నెం బి॥	64-00	65-00
యం. కె. కె.	62-00	63-00
కుసుమ బి,	49-00	58-00
ఢిల్లి తోగాలు	62-00	68-00
కె. 12 బి॥	60-00	61-00
తెల్ల తొన్నలు	54-00	60-00
పట్టి " 2 రం॥	29-75	34-00
పచ్చ "	34-00	35-50
పసుపు	142-00	157-50
పెద్ద కందులు	48-00	50-50
ఎర్ర కందులు	40-00	43-15
పెసలు	42-00	43-00
మినుములు	62-00	66-00
పెసగలు	41-00	43-00
ఉలవలు	26-00	26-75
బెల్లం	53-00	58-00
మిర్చి	145-00	215-00
కొత్తచింతపండు	50-00	71-00
ఉల్లిగడ్డ	32-00	34-00
గోధుమలు బం॥	60-00	72-00
మక్క గోధుమలు		
కుసుమలు	60-00	67-00
నువ్వులు	95-00	110-00
యిలాతి పలుకు	66-00	68-00
పెద్ద యిలాతి	93-00	95-50
ఆముదాలు	56-00	59-50
పత్తి గింజలు	35-75	37-00
మూటె	15-75	
పెద్ద కందిపప్పు	63-00	68-00
చిన్న కందిపప్పు	60-00	62-00
మినుప పప్పు	88-00	90-00
పెసర పప్పు	63-00	66-00
పెసగ పప్పు	54-00	61-00
పిరి పెసగ పప్పు	76-00	77-00
అంక పప్పు	49-00	45-00
ధనియాలు	48-00	50-00

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 11
(బంగారు ధర తెలియవరచలేదు.)

బులియన్ కెండి రెడి	30-00
మూటె గింజలు రెడి	
వేరుపెసగ పెద్దది	39-75
నిజాం	40-12
కోరమాండల్ రెడి	41-25
మూటె గింజలు [వాయిదా]	
అవిశె పెద్దవి)	32-62
" చిన్నవి	31-00
ఆముదాలు (మద్రాసు)	32-12
" పెద్దవి	31-50
వేరుపెసగ మూటె	16-60
కొబ్బరి మూటె	31-00
అవిశె "	14-50
ఆముదం (మొదటి రకం)	14-60
" (రెండవ రకం)	13-90
పుదీన	110-00
పాదరసం	2450
కర్పూరం	16-00
లవంగాలు	810-00
మిరియాలు	188-00
రాగితుక్కు	55-00
సీసం	170-00
తగరం	255-00

సర్దార్ స్వరణ్ సింగ్ ఢిల్లీకి తిరుగు పయనం

కరాచీ, ఫిబ్రవరి 11

కరాచీలో కాశ్మీర్ చర్చల తృతీయ ఘట్టం ముగించుకొని రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, భారత ప్రతినిధి వర్గానికి చెందిన మరి ఎన మందు గురు సభ్యులు నేటి ఉదయం తిరిగి ఢిల్లీకి ప్రయాణమైనారు.

ఆకాశవాణి

బుధవారం
13-2-1963

హైదరాబాద్-ఎ

485.4 మీ (7-40 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 వార్తా క్రమ వివరణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రసక్తాంశం 7-20 విజయవాడవలె 7-30 హిందూస్థానీ సంగీతం : దేశభక్తి పాటలు 7-45 రైతాంగం : ఖయాల్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 ఎమ్. ఎ. సుందరం: వేణువు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము విజయవాడనుండి రిలే) 1-00మహిళా సమాజపు స్త్రీల కార్యక్రమము 1-30 రైతాంగం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాదు బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామసుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 ఆదాన్ ప్రదాన్ 7-30 ఉర్దూలో వార్తలు 7-45 పుస్తక సమీక్ష (ఉర్దూ) 8-00 అమోఘ వాక్కు నాటిక (మద్రాసు నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-45 లలిత సంగీతం 10-00 మన్నార్ గుడి సావిత్రి అమ్మాళ్ : గోటువాద్య 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 దేశభక్తి గీతాలు 7-30 నేతి శ్రీ రామశర్మ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 శాస్త్రీగానము 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే) 12-10 భారత దేశము చైనా భూతము 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళాసమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 లలిత సంగీతం 1-40హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామసుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామసుల కార్యక్రమము 7-30 నాటిక (హిందీ) 7-45 రణదుందుభి సంగీత రూపకము 8-00 అమోఘ వాక్కు నాటిక (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 9-15 ఢిల్లీ నుండి రిలే 9-45 లలిత సంగీతం 10-00 మన్నార్ గుడి సావిత్రి అమ్మాళ్ : గోటువాద్య 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

పూనాలో మునె న్నడూ జరుగని అపూర్వమైన ప్రదర్శన :
పారిశ్రామిక, వస్త్ర ప్రదర్శన (1963)
(1963 ఏప్రియల్‌లో)
ప్రధాన పోషకులు: మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకరు శ్రీ టి. యస్ ఖాన్ పెసిడెంట్ సలహామండలి: పూనా మేయర్ శ్రీ బి జి జగ్‌తాప్
వర్మన్ సలహా సంఘం: పంజాబ్ మాజీ గవర్నర్ శ్రీ ఎస్ వి. గాడ్గిల్
* రిపబ్లిక్ డే నుంచే సాల్స్ బుకింగ్ ప్రారంభమైంది.
* లాభాలలో కొంతభాగం రక్షణనిధికి విరాళంగా ఇవ్వబడుతుంది
* ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలకు వచ్చే ప్రకటన చూడండి
పారిశ్రామిక, వస్త్ర ప్రదర్శన (1963) పూనా
నగర కార్యాలయం:- 499 శుక్రవార్ పేట, పూనా-2
ఫోన్ నెంబర్ :- 25128 : 28448
స్టాల్స్ బుక్ చేసుకోవడానికి నేడు శ్రీ ఆర్. వి. ఆగర్ జాజ్‌మహల్ హోటల్ సికింద్రాబాదుతో సంప్రదించండి

కువైట్‌పై హక్కు విప్లవ ప్రభుత్వంకూడా వదలుకోదట

డెమాస్కస్, ఫిబ్రవరి 11(ఎ.పి)

చమురు సమృద్ధిగాగల కువైట్ ఇరాక్‌కు చెందాలన్న అభ్యర్థనకు ఇరాక్ నూతన ప్రభుత్వం స్వస్తి చెప్పే అవకాశం లేనట్లే తెలుస్తున్నది.

అయితే ఉభయదేశాలు వరప్రసాదాంగీకారంతో ఒక ఒడంబడిక కుదుర్చుకోగల అవకాశాలు అధికంగా కానవస్తున్నాయి.

విదేశాంగ విధానం, రక్షణ వ్యవహారాలకు సంబంధించి అంగీకృత ఏకైక విధానాన్ని అనుసరించే వర్ధమాన ఉభయ దేశాల సమాఖ్య రూపొందవచ్చునని అభిజ్ఞవర్గాల అభిప్రాయం.

ఇరాక్ మాజీనియంత కాసిమ్ కువైట్ పార్శ్వభౌమాధి కారాన్ని గురించి 1961 సం. లో లేవదీసిన సమస్య పరిష్కారం కాగలదని ఈ వర్గాలవారు భావిస్తున్నారు.

ఉభయదేశాలు సమాఖ్యగా ఏర్పడి వప్పటికీ ఏదేశానికాదేశం ఆంతరంగిక వ్యవహారాలలో సర్వాధికారాలు కలిగి ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలలో కూడాఉభయదేశాలకు సర్వస్వతంత్ర ప్రతిపత్తి వుంటుంది.

అరవై లక్షల ఇరాకులు మూడు లక్షలు మాత్రమేఉన్న కువైట్‌పై ఆధిపత్యం పొందగలరన్న భయాందోళనలు ఈ ఏర్పాటువల్ల తొలగిపోగలవు. తమ దేశంలోని చమురువల్ల వచ్చే లాభాలు ఇతరులు ఆశిస్తారని కువైట్‌లు పడుతున్న భయాన్నికూడా ఇది తొలగజేస్తుంది.

తిరిగి రాచరికం తలఎత్తే అవకాశం లేదు

ఇరాక్ పరిస్థితిపై అధికార వర్గాల వివరణ

పన్నా, ఫిబ్రవరి 11 (ఎ.పి.)

యెమెన్‌లో 20 వేల మంది ఈజిప్టు సైనికులు ఉన్నారని, నాజర్ అండ ఉన్న విప్లవ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎట్టి పోరాటాన్ని జరిపే అవకాశం రాచరిక వాదులకు ప్రసక్తంగా లేదని తెలుస్తున్నది.

పొరుగు అరేబియా తూర్పు పరిహద్దు ప్రాంతంలో మారుమూలన ఉన్న కొండజాతి ప్రాంతాలు మాత్రమే రాచరిక వాదుల అధీనంలో ఉన్నాయి.

గత 10 రోజులుగా ఉత్తర ప్రాంతంలో ఎట్టి పోరాటం జరుగలేదు.

కుడ్యపట్టణం పన్నాలో యథాప్రకారంగా పౌర జీవనం ప్రారంభమయింది.

ఈజిప్టు యెమెన్ జాతీయ సైనికులు వీధులలో కవాతాడుతూ తిరుగుతున్నారు.

పరిహద్దు ప్రాంత పొదవులా ఈజిప్టు సైనికులు ఎట్టి ఆయుధాలు లేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారు వారికి అక్కడి కొండజాతి ప్రజలు హృదయపూర్వకమైన స్వాగతాన్ని యిస్తున్నారు.

యెమెన్‌లో ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు చెందిన ఆరు బ్రిగేడ్ల సైన్యం, వారికి సహాయంగా మరికొన్ని ఆదనపు దళాలు ఉన్నవని అధికారవర్గాలు తెలుపుతున్నవి.

వీటిలో రష్యాకు చెందిన మధ్యరకం టాంకులు సాయుధ మోటారు శకటాలు కూడా ఉన్నవి.

అంతేగాక యెమెన్‌లో ఈజిప్టు వైమానికి దళానికి చెందిన 40 విమానాలు ఇల్యూషియన్ రవాణా విమానాలు మధ్యరకం జెట్ బాంబర్ ఫైటర్ విమానాలు ఉన్నాయ

ఈ విధంగా జరుగుతున్న సైనిక సమీకరణం వల్ల పదవీచ్యుతుడైన ఇమామ్ మహమ్మద్ అల్ బదర్ సైన్యాలను తిరిగి దేశంలోకి రానిచ్చే ఉద్దేశ్యం అధ్యక్షుడు నాజర్‌కు లేదన్న విషయం స్పష్టమయింది.

పలస తత్వానికి స్వస్తి చెప్పేవరకు పోరాటం ఆగదు

శ్రీ జోమో కెన్యాట్టా ఉద్ఘాటన

మోషి ఫిబ్రవరి 11 (ఏ. యఫ్. పి.)

డర్బన్, సాలిస్‌బరీ, అంగోలాలలో కూడా ఇటువంటి సమావేశాలను నిర్వహించకలిగేవర్యంతం విశ్రమించరాదని తాము భావిస్తున్నామని కెన్యా నాయకుడు "జోమో కెన్యాట్టా" అసియా ఆఫ్రికారాజ్యాల ఐక్యతా మహాసభ తుది సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ సమావేశంలో ప్రసంగించే నిమిత్తం నిన్న ఇక్కడకు చేరుకున్న కెన్యాట్టా సభలో ఉపన్యసిస్తున్న సమయంలో సభ్యులు మధ్య మధ్య పెద్ద పెద్దగా హర్షధ్వానాలు చేస్తూ అభినందించారు.

ఆసియా ఆఫ్రికాలలో ఒక్క అంగుళం నేలనైతం వదిలిపెట్టకుండా సామ్రాజ్యవాదం తేలక వలసపాలన కిందగాని ఉన్నంత కాలం ఈ పోరాటం నిరాఘాటంగా కొనసాగ గలదని ఆయన అన్నారు.

అనంతరం ఆయన కెన్యాను గురించి మాటలాడుతూ తమ దేశానికి ఈనాటి స్వాతంత్ర్యం స్వాతంత్ర్యం సిద్ధించ గలదని జాతి పేర పేరుపాటు ధోరణులు ఉన్నప్పటికీ తమపార్టీ ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ వాస్తవమైన ఆఫ్రికా జాతీయ సోషలిస్టు ప్రభుత్వ స్థాపనకే పాటు పడటానికి నిర్ణయించు కొన్నదని అన్నారు.

వడ్లధర నాలుగుశాతం హెచ్చించడానికి భారత ప్రభుత్వ అంగీకారం

నెల్లూరులో మంత్రి బలరామరెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి విలేఖరి)

నెల్లూరు ఫిబ్రవరి 11

కేంద్ర ప్రభుత్వం 1959 లో వడ్లకు నియమించిన ధరలపై 4 శాతం హెచ్చించడానికి ఆమోదించిందనీ, దీని వల్ల వ్యవసాయోత్పత్తి దారులకు మరుగుకు 12 అదాలవంతున ఆదనంగా లభిస్తుందనీ, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ వి. బలరామరెడ్డి తెలిపారు.

నెల్లూరులోని స్టోనుహౌస్ పేటలోని నెల్లూరుజిల్లా సహకార మార్కెటింగు సొసైటీ వారి విద్యుత్ మిల్లును మంత్రి ఈనెల 8వ తేదీన ప్రారంభించారు. రాష్ట్ర నీటిపారుదలా, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ వి.వి.సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ బలరామరెడ్డి మాట్లాడుతూ వడ్ల పంట కొద్దిగా తగ్గిపోయి 1959లోని ధరలు ఆర్థికంగా లాభసాటిగా లేవని రాష్ట్రంలోని రైతులు తెలిపినందువల్ల వడ్లధరను 12 శాతం పెంచాలని తాము కేంద్రాన్ని కోరామని తెలిపారు ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ఆహారోత్పత్తులను అధికంచేయడానికి ప్రోత్సాహకరంగా ఉండాలంటే వడ్లధరను పెంచుట చాల అవసరము కాని కేంద్రం 4 శాతంమాత్రం హెచ్చించ డానికు అంగీకరించిందని వారన్నారు. ఇప్పుడు హెచ్చించినరేట్లతో నెల్లూరు పుట్టెడు మొలకలకు వడ్లకు కు 320 వెల లభిస్తుంది. ఇది కొంతవరకు గిట్టుబాటుగా ఉంటుందనే తాము భావిస్తున్నట్లువారు తెలిపారు. నెల్లూరు జిల్లాలోని రైతులు సేకరణోద్యమంలోకి దిగి ఈ జిల్లా అత్యంగా నిర్ణయించిన 20 వేలటన్నుల బియ్యాన్ని సేకరించాలని వారన్నారు.

సహకార రంగంలో కొత్తగా ప్రారంభించిన ఈ మిల్లుకు విజయాన్ని కోరుతూ జిల్లా మార్కెటింగు సొసైటీ మిల్లు వ్యవస్థాపక సంఘం నూటికి ఒక వంతు లాభంమాత్రం పుచ్చుకొని మిగతా లాభాలను ఈ మిల్లులో తమ వడ్లను అడించుకొనే రైతులకుచెందే అట్లు చేయాలని శ్రీ బలరామరెడ్డి విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో సహకార వినియోగదారుల సంఘాల పరువను స్థాపించనున్నది. కాబట్టి ఈమిల్లులో తయారయ్యే బియ్యానికి శాశ్వతమైన విక్రయమార్గం ఉండగలదని వారాశించారు.

శ్రీ వి. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులకు లాభకరంగా ఉంటేనే సహకార రంగంలో బియ్యపుమిల్లును స్థాపించే ఉద్దేశ్యం పూర్తిగాగలదని అన్నారు. ఈ విషయంలో ఇక్కడ జరుగుతున్న ప్రయోగంవల్ల సహకార రంగంలోని సంస్థకూ పైవేటు సంస్థకూ ఉండే వ్యత్యాసం రైతులకు చక్కగా బోధ పడేవిధంగా ఈమిల్లును నడుపుకొంటారని వారాశించారు.

సంఘ కార్యదర్శి శ్రీ వి. వెంకట సుబ్బారెడ్డి కృతజ్ఞతలు అర్పించారు.

విప్లవ ప్రభుత్వానికి స్థిరత్వం చేకూరితేనే బ్రిటన్ గుర్తింపు

లండన్, ఫిబ్రవరి 11 (ఎ. పి)

విప్లవ ప్రభుత్వానికి ఇరాక్‌లో గట్టి పట్టు చిక్కినట్టు ధృవపడటంతో నూతన ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించగలదని అధికారవర్గాలవారు అభిప్రాయ పడుతున్నారు.

ఒక దేశ ప్రభుత్వాన్ని గుర్తించడానికి బ్రిటన్ మామూలుగా పాటించే నియమాలను సమీక్షించి వీలైనంత త్వరలో నూతన ఇరాక్ ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించగలదని అధికార వర్గాలవారు తెలిపారు.

అయితే మామూలుగా పాటించే నియమాలేమిటో అధికార ప్రతినిధి వివరించలేదు. ఒక ప్రభుత్వం గుర్తింపబడటానికి ముందు అది స్థిరపడటం అవసరమనిమాత్రం ఆయన అన్నారు.

ఢిల్లీలో జర్నలిస్టుల సదస్సు నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 (పి. టి. ఐ.)

భారతవార్తా సంస్థకు 1963-1978 మధ్య కాలంలో అభివృద్ధికగల అవకాశాలను గురించి రేపుఇక్కడ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో ప్రారంభం కానున్న సదస్సులో చర్చిస్తారు.

ఈ సదస్సు ఆరు రోజులపాటు జరుగుతుంది. దేశంలోని వివిధప్రాంతాలనుండి విదేశాలనుండి దాదాపు 30 మంది సీనియర్ జర్నలిస్టులు ఈగోష్ఠిలో పాల్గొంటారు.

ఇండియన్ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడైన ఏర్పాటు చేస్తున్న ఈ సదస్సు ఆఖరి సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తారు.

ఉపరాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుసేన్ సదస్సు సమావేశాలలో కొన్నింటికి హాజరవుతారు.

భయిన్సా మార్కెటింగ్ సొసైటీ భవనానికి శ్రీచెన్నారెడ్డిశంకుస్థాపన

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (పి యస్ యస్)

రాష్ట్ర ప్రణాళిక సంచాయతీరాజ్ మంత్రి డాక్టరు శ్రీ యం. చెన్నారెడ్డి భయిన్సా మార్కెటింగ్ సొసైటీ భవనానికి గత గురువారంనాడు శంకుస్థాపన చేసారు

ఈసందర్భంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయదారులను వర్తకులు దోపిడీ చేయకుండా నివారించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఉత్తరాంధ్రంలో మార్కెటింగ్ కు ప్రముఖమైన స్థానాన్ని అక్రమించిందని అత్యవసర పరిస్థితిలో వస్తువుల ధరలు పెరగకుండా చూడడం వర్తకుల విద్యుక్తధర్మమని అన్నారు.

రైల్వేల ఉపమంత్రి కొత్తగూడెం రాక

కొత్తగూడెం ఫిబ్రవరి 11

రైల్వేల కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎస్. వి రామస్వామి నిన్న ఇక్కడికి వచ్చారు.

ఆయన కాలరేలను, భద్రాలదమూ సందర్శించారు.

ఇబ్రాహీంతో చర్చల పట్ల రాష్ట్రం వైఖరి

(1వ పేజీ తరువాయి)

వరకు గుల్జారీలాల్ కమిషన్ నివేదిక పరిశీలన మన బాయిదా వేయాలని మీరు లోగడ సూచించలేదా అన్న ప్రశ్నకు "అవునని" శ్రీ సంజీవరెడ్డి జవాబు చెప్పారు. ఈ వివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించుటకు కేంద్రం కోరుతున్నపుడు అందుకు ఎవ్వరూ అభ్యంతరం చెప్పలేనవని లేదని అన్నారు ముఖ్యమంత్రి.

కేంద్రమంత్రులు రాష్ట్రమంత్రులతో జరపవున్న చర్చలగురించి తమకు అధికారికంగా వర్తమానం ఏదీ అందలేదని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి వ్యక్తిగతంగా లేఖ వ్రాశారనీ, తాను కాశీబాదలో ఉండగా ఆయన ట్రంక్ టెలిఫోన్‌లో సూట్లాడారనీ అమీదట వర్యటన రద్దుచేసుకొని నగరానికి తిరిగి వచ్చినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

అవసరమైతే ప్రతిపక్షాలతో సంప్రతింపులు

కేంద్రం అభిప్రాయమేమిటో మొదట తెలుసుకున్నతర్వాత, అవసరమైతే ప్రతిపక్ష నాయకులతో సంప్రతించి, వారి సలహా తీసుకోగలమని శ్రీ సంజీవరెడ్డి తెలియచేశారు.

చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. ఎ. నరసింహారావు ఇరిగేషన్ వ్యవహారాల సలహాదారు శ్రీ యల్. వి. కృష్ణ అయ్యర్, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కె. యల్. రావు ప్రభృతులతో ముఖ్యమంత్రి నేడు చర్చలుజరిపారు. ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డికూడా ఈ చర్చలకు హాజరైనారు.

చైనా టిబెట్ రైలుమార్గం నిర్మాణంపని పునః ప్రారంభం

డార్జిలింగ్‌కు వచ్చిన శరణార్థుల వెల్లడి

డార్జిలింగ్, ఫిబ్రవరి 11 (పి టి ఐ)

చైనా టిబెట్‌లను కలుపుతూ వేస్తున్న రైలుమార్గపు నిర్మాణ పథకపు పనిలో మిగిలిన సగాన్ని చైనా ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని ఇక్కడకు చేరుకున్న టిబెట్ శరణార్థులు తెలిపారు.

ఈ పథకంక్రింద లాసా-లాంఛేలను కలుపుతూ వెయ్యిమైళ్ళ పొడవుగల రైలుమార్గపు నిర్మాణపుపని 1960 లో చైనా ప్రారంభించింది

రైలుమార్గం లాసామండి టిబెట్ తూర్పుప్రాంతంలో ఉన్న "పాండో" కుండా చైనాలో "కన్మ్యూ" రాష్ట్రంలోని లాంఛేకు వెడుతుంది.

గత సంవత్సరం ప్రారంభానికల్లా ఈనిర్మాణపుపనిలో పగంసంతను చైనా పూర్తి చేసింది.

లాంఛేనుండి పాండోవరకు ఈరైలు మార్గాన్ని నిర్మించి అక్కడితో ఈపనిని తాత్కాలికంగా నిలిపివేశారు.

ఈవిధంగా చైనావారు పనిని నిలిపివేయడానికిగల కారణాలను గురించి ఈ శరణార్థులు రకరకాలుగా చెపుతున్నారు.

ఈనిర్మాణపు పనికోసం అయత్తపరిచిన సాధన సంపత్తిని చైనావారు భారతదేశంపై పెద్దఎత్తున దాడిచేసే సంకల్పంతో, అక్కడనుండి తరలించారని, చెపుతున్నారు.

వచ్చే వర్షాకాలం లోగా మిగిలిన రైలుమార్గపు నిర్మాణం పనిని పూర్తి చేసే తలంపులో చైనా అధికారులు తిరిగి యిప్పుడు పనిని ప్రారంభించారని వారు తెలిపారు.

"ఇండియానుండి కాశ్మీర్‌ను ఎవ్వరూ విడదీయ జాలరు"

కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ పునరుద్ఘాటన

గుర్దాస్‌పూర్ ఫిబ్రవరి 11

కాశ్మీర్ ఇండియా అంతర్భాగమనీ జమ్మూ కాశ్మీర్ ప్రజలు తన్న ఇతరులెవ్వరూ ఈ రెంటినీ విడదీయ జాలరనీ కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ నిన్న ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

మాతృభాగం నుండి అంగుళం మేరకు వైదొలగటానికి మేమెన్నడూ అంగీకరించమని ఆయన పేర్కొన్నారు.

నగరంలో నేడు

నాటక కళాపరిషత్తు కార్యక్రమాలలో ప్రకటించిన నాటకాలే కాక రేపు ఉదయం 10-30 గంటలకు ప్రత్యేక కార్యక్రమం మరాటీ నాటకం "తుర్యూ ప్రేమ్ రసాగసా" రాత్రి 10 గంటలకు శ్రీనటరాజ రామకృష్ణ నృత్యనిలయం విద్యార్థుల నృత్య ప్రదర్శనం ఉంది. సాయంకాలం 7-30గంటలకు మలయన్ సాంస్కృతిక ప్రతినిధివర్గం రవీంద్రభారతిని సందర్శిస్తారు

లండన్, ఫిబ్రవరి 11

ఇరాక్‌లో అనిశ్చిత పరిస్థితి కారణంగా బాగ్దాద్‌కు విగిటిషి ఎయిర్ వెళ్లే కార్వారేవన్ విమానాల ప్రయాణం నిలుపు చేయబడింది.

రైల్వేలైను దాటుతూ ఉండగాఎక్స్‌ప్రెస్ ఢీకొని నలుగురి దుర్మరణం

మోకామెహ (బిహార్)
ఫిబ్రవరి 11

నలుగురు వ్యక్తులు ఒక రైల్వే లైను దాటుతూ ఉన్నప్పుడు ఎక్స్‌ప్రెస్ పాట్నా రైలు ఒకటి వారి మీదుగా వెళ్లిన ఫలితంగా వారు దుర్మరణానికి పాల్పడారు. వీరిలో ఇద్దరు స్త్రీలు న్నారు. మోకామెహ సమీపంలోని హతీదా స్టేషన్ వద్ద ఈ ప్రమాదం జరిగింది

మరో ఆరుగురు ఈ ప్రమాదంలో గాయపడ్డారు.

ఇండియాకు 2 వేల జపాన్ ట్రక్కులు

టోక్యో, ఫిబ్రవరి 11 (రాయిటర్)

ఇండియాకు ఈ సంవత్సరం ఆగస్టు వెలాఖరులోగా 2 వేల ట్రక్కులు సరఫరా చేయడానికి ఒక ఒప్పందం కుదుర్చుకున్నట్టు నిస్సాన్ మోటార్ కంపెనీ నేడు ప్రకటించినది.

కబడ్డీ పోటీ సందర్భంగా కొట్లాట

ఎనిమిదిమంది అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాదు, ఫిబ్రవరి 11

హైదరాబాదు, కవాడిగూడా జట్టులమధ్య మారెడ్‌పల్లిలో జరిగిన కబడ్డీ సైనల్ పోటీ సందర్భంగా అల్లర్లు చెలరేగగా పోలీసులు జోక్యం చేసుకొని ఎనిమిదిమందిని అరెస్టు చేశారు.

సైనల్ పోటీ సందర్భంగా జరిగిన సమావేశానికి శాసన సభ్యులు కె. కె. యస్ నారాయణ అధ్యక్షత వహించారు. ఒక పాయింట్ తో హైదరాబాదు గెలిచినట్టు ప్రకటించగానే కవాడిగూడా జట్టుకు సంబంధించిన వారు రెఫరీని గేలిచేయటం ప్రారంభించారు. ఒకరినొకరు మాటలతో దుర్భాషణ ప్రారంభమై ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం వరకూ వెళ్ళింది. ముగ్గురు వ్యక్తులకు గాయాలు తగిలినవి

తిరుమలగిరి పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఇంకా ఇతర సబ్‌ఇన్‌స్పెక్టరు వెంటనే అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు ఇంతలో కొందరు బళ్ళ ఒక దళం అక్కడికి చేరుకున్నది గాయపడినవారిని గాంధీ ఆస్పత్రిలో చేర్చారు సికిందరాబాదు పోలీసు అసిస్టెంటు కమిషనర్ శ్రీ యాకూబ్ అలీ ఖాన్ ఆస్పత్రిలోకి వెళ్ళి గాయపడిన వారిని చూసి వచ్చారు దర్యాప్తు సాగుతున్నది

మంత్రుల పర్యటన

ముఖ్యమంత్రి డాక్టర్ యస్ సంజీవరెడ్డి ఫిబ్రవరి 15వ తేదీన రా 9-10 గంటలకు కాచీగూడానుంచి బయలుదేరి దోర్నాచలం వెళ్తారు. అనంతపురం కర్నూలులలో పర్యటించి, ఫిబ్రవరి 17 వ తేదీ ఉదయం 5-40 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

* * *

ఫిబ్రవరి 6వ తేదీన మద్రాసు వెళ్ళిన ఆరోగ్య వైద్యశాఖలమంత్రి శ్రీ యస్ ఆర్ శివరామప్రసాద్, ఫిబ్రవరి 9వ తేదీన విజయవాడ మార్గంగా తల్లపల్లి చేరుకుంటారు. ఫిబ్రవరి 10నుంచి 13వ తేదీవరకు నాల్గురోజులలో గుడివాడ పామర్రు జిల్లాలకు విడిదులు ఏర్పాటు చేసి కార్యక్రమాలలో పాల్గొంటారు. ఫిబ్రవరి 14వ తేదీన ఉ 9 గంటలకు విజయవాడ మార్గంగా రాజధానికి తిరిగి వస్తారు.

అక్స్‌ఫర్డ్ బాడ్మింటన్ టీమ్‌లో ముగ్గురు భారతీయులు

లండన్ ఫిబ్రవరి 11.

అక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ కాలూరు బాడ్మింటన్ జట్టుకూ కెంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం బాడ్మింటన్ జట్టుకూ మార్చి 2వ తేదీన జరిగే వార్షిక పోటీలో అక్స్‌ఫర్డ్ తరపున అదే ఆటగాళ్ళలో ముగ్గురు భారతీయ విద్యార్థులు ఎన్నికైనారు వారిపేర్లు ఎమ్. ఎ. అటాఉల్లా వి. ఆర్, బోపి ఎస్. కె. నూర్, ముగ్గురే వీరిద్దరు విద్యార్థులను మాత్రమే యీ రెండు జట్లూ ఎంచుకొనవచ్చు.

స్పార్టన్ ఆటో-లాక్యూర్స్
ఐదు పత్యేకతలను కలిగిఉన్నది
* ప్రకాశవంతమైన మెరుగులు * పూయడం సులభం * చిరకాల మన్నిక * చౌకగా పోలి మెరుగులు * ఒకే పరిమాణమైన నాణ్యత
మరియు తయారు చేసినవారు
-ఇండియా సర్టిఫికేట్
అడిసన్స్ పెయింట్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్
నెల్లియం, మద్రాసు - 11
మెంబర్ : ఇండియన్ పెయింట్ ఎసోసియేషన్
డిస్ట్రిబ్యూటర్స్/సాకిట్స్: ఎమ్‌పీ కార్పొరేషన్ ప్రయివేట్ లిమిటెడ్
సిద్దియంబర్ బజార్, హైదరాబాద్

1963 అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో ఫిబ్రవరి 10వ తేదీన గోల్కొండ సిగరెట్ స్టాలువద్ద లేబర్ కమిషనరు బహుమతి కూపన్ల "డ్రా"ను జరిపారు.
బహుమతులను పొందినవారు తమ తమ బహుమతులను ముషీరాబాదులో నున్న గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీనుంచి పగలు 10 మొదలు 4 గంటల మధ్య తీసుకోవలెను.

| | | |
|---|---